
Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన-కుంభాభిషేక మహోత్సవం..!

విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:32 | శనివారం | జూన్ 07, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.14 | Issue No.32 | Saturday | 07 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



**20 లక్షల మందికి 'వర్క్ ఫ్రమ్ హోమ్' కార్యాచరణ**

**నీతి ఆయోగ్‌తో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు**

# 8 జిల్లాలతో 'విశాఖ ఎకనమిక్ రీజియన్'

**2032 నాటికి 120 బిలియన్ డాలర్ల ఎకానమీ**

**మూలపేట – కాకినాడ మధ్య బీచ్ రహదారి అభివృద్ధి**

**మరో ముంబైలా విశాఖను తీర్చిదిద్దేలా ప్రణాళికల అమలు**

**గుర్తించాలని ఆదేశం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

'విశాఖ ఎకనమిక్ రీజియన్'ను ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దాలని... 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల సంపద సృష్టి ఈ రీజియన్ నుంచి జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వచ్చే ఏడేళ్లలో విశాఖను మరో ముంబై నగరంలా తీర్చిదిద్దాలని నిర్దేశించారు.

విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, ఏఎస్ఆర్, మన్యం.. మొత్తం 8 జిల్లాల పరిధిలో ఎకనమిక్ యాక్టివిటీ పెరిగేలా ప్రాజెక్టులు నెలకొల్పాలన్నారు.

8 జిల్లాల్లో వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు గుర్తించాలని అధికారులను ఆదేశించారు. 36 వేల చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం, 15.5 మిలియన్ జనాభా కలిగివున్న విశాఖ రీజియన్‌లో ప్రస్తుతం 49 బిలియన్ డాలర్ల జీడీడీపీ నమోదవుతోందని... 2032 నాటికి 20 నుంచి 24 లక్షల మేర ఉద్యోగాలు పెరిగేందుకు అవకాశం ఉండటంతో ఈ ప్రాంతం రాష్ట్ర పురోగతిలో కీలకం కానుందన్నారు. 7 గ్రోత్ డ్రైవర్లు గుర్తింపు : శుక్రవారం సచివాలయంలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో 'విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్'గా అభివృద్ధి చేసే అంశంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. 6 పోర్టులు, 7 మాన్యుఫాక్చరింగ్ నోడ్లు, 17 మేజర్ వ్యవసాయ క్షేత్రాలు, 6 సర్వీస్ హబ్స్, 12 పర్యాటక హబ్స్‌తో విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

దీనిపై నీతి ఆయోగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పోర్టు, ఐటీ, వ్యవసాయం, పర్యాటకం, హెల్త్ కేర్, పట్టణీకరణ, మౌలికవసతుల కల్పన... ఇలా 7 గ్రోత్ డ్రైవర్లుగా రూపొందించిన ప్రణాళికలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం అత్యంత ప్రాధాన్యమైన 41 ప్రాజెక్టులను చేపట్టాల్సి ఉందన్నారు.

సాకారమైతే ఫలితాలు ఇలా : విశాఖ ఎకనమిక్ రీజియన్ ప్రణాళికలు అమలు చేయగలిగితే వచ్చే 7 ఏళ్లలో 7.5 లక్షల గృహాలు, 10,000 హోటల్ రూములు, 20 వరకు ఇన్నోవేషన్ సెంటర్లు, 10 కాలేజీలు, 7,000 ఆస్పత్రి బెడ్స్,

మిగతా 2లో

# కృష్ణా-గోదావరి డెల్టాకు తక్షణం నీరివ్వండి

**తుఫాన్లు ముప్పు తప్పేలా పంట కాలం ముందుకు జరగాలి**

**శాస్త్రీయంగా వాటర్ ఆడిటింగ్-వాటర్ మేనేజ్మెంట్**

**365 రోజులు పంటలతో పచ్చగా ఉండాలి**

**జలవనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**బుడమేరులో పూడిక తొలిగించాలని అధికారులకు సీఎం ఆదేశం**

**పిజియో మీటర్లు, సెన్సర్ల కొనుగోలుకు రూ.30 కోట్లు కేటాయింపు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

కృష్ణా, గోదావరి డెల్టాలో పంటల సాగు వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాన్లు కంటే ముందుగానే పంటలు చేతికొచ్చేలా పంటల సాగు కాలంలో మార్పులు తీసుకురావాలని సూచన చేశారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జలవనరుల సమర్ధ వినియోగం.. ఈ 3 అంశాలపై అధికారులు ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా... 3 పంటలు నిరంతరం పండించేలా చూడాలన్నారు. భూగర్భ జలాల వివరాలు తెలుసుకునేందుకు ఉపయోగించే పిజియో మీటర్లు, ఇంకా ఏడబ్ల్యుఎస్ సెన్సర్లు రాష్ట్రంలో కొన్ని చోట్ల పనిచేయకపోవడంపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణం నూతన పరికరాలు కొనుగోలు చేసేందుకు రూ.30 కోట్లు విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చారు. నిర్వహణా లోపాలు సరిచేసుకుని వాటర్ ఆడిట్ శాస్త్రీయంగా చేపట్టాలని చెప్పారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలో నిర్మించాల్సిన అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు. భూగర్భ జలాల వివరాలతో బులిటెన్లు :శుక్రవారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిం చిన ముఖ్యమంత్రి 'జలవనరుల లభ్యతను బట్టి నీటి సమర్ధ వినియోగం జరగాలి. భూగర్భ జలాలు 20 మీటర్ల కన్నా తక్కువ ఉన్న మండలాలు, 8-20 మీటర్ల మధ్య భూగర్భ జలాలు ఉన్న మండలాల వివరాలు అందించాలి. బేసిన్లు, జిల్లా ల వారీగా, సెంట్రల్-లోకల్ బులిటెన్లు రిలీజ్ చేయాలి. రాష్ట్రంలో సగటు భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసు కోవాలి. సీలేరు నీరు కృష్ణా డెల్టాకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలి. హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ వైడనింగ్ పనుల్లో వేగం పెంచాలి. వెలిగొండ స్టేజ్ 1 పనులు 2026 జూన్ కల్లా పూర్తి కావాలి. కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండి. శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టండి. బుడమేరు ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడికతీత, ముళ్ల కంపలు తొలిగించండి. ఒక్క ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా..

మిగతా 2లో

# ఉగ్ర కుట్రలను సాగనివ్వం





**కశ్మీర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర హెచ్చరిక**

**శ్రీనగర్‌లో చారిత్రక చినాబ్ వంతెనను ప్రారంభించిన ప్రధాని మోదీ**

**ఎన్ని కుట్రలు చేసినా కశ్మీర్ అభివృద్ధి ఆగదని స్పష్టం**

**పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావించిన ప్రధాని**

**ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు**

**భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్‌కు అధికారికంగా అనుసంధానం**

శ్రీనగర్: జమ్ముకశ్మీర్ అభివృద్ధి ప్రస్థానంలో చినాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన ఒక కీలక మైలురాయి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, కుట్రలు పన్నినా కశ్మీర్‌లో ప్రగతిని ఎవరూ నిలువరించలేరని ఆయన స్పష్టం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం తొలిసారిగా కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని, శుక్రవారం ఈ ప్రతిష్ఠాత్మక వంతెనను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పహల్గామ్ దాడి ఘటనను, ఉగ్రవాదులకు బుద్ధి చెప్పిన 'ఆపరేషన్ సిందూర్'ను ఆయన గుర్తుచేశారు."మన పొరుగున ఉన్న దేశం పర్యాటకానికి, మానవత్వానికి శత్రువులా వ్యవహరిస్తోంది. ఇక్కడి పర్యాటకాన్ని దెబ్బతీసి, పేదల జీవనోపాధిని దెబ్బతీయాలని చూస్తోంది" అని ప్రధాని అన్నారు.

మిగతా 2లో

# రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఆర్బీఐ



న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ముచ్చటగా మూడోసారి కీలక వడ్డీ రేట్లను తగ్గించింది. రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో రెపో రేటు 6 శాతం నుంచి 5.50 శాతానికి చేరనుంది. ఆర్‌బీఐ నిర్ణయంతో బ్యాంకు ఈఎంఐలు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీరేట్లు తగ్గనున్నాయి. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఆర్‌బీఐ ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లోనూ కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్లు మేర తగ్గించింది. తాజా ప్రకటనతో ఈ ఏడాదిలో రెపో రేటు ఇప్పటి వరకు ఒక శాతం మేర తగ్గింది.మరోవైపు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటును 5.25 శాతంగా ఉంచిన ఆర్‌బీఐ, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటును 5.75 శాతంగా ఉంచింది. ఈ విధంగా ద్రవ్య పరపతి విధాన కమిటీ సర్దుబాటు వైఖరి నుంచి స్థిర విధానానికి మారాలని నిర్ణయించినట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు.

మిగతా 2లో

# ఏఐలో యువతకు నైపుణ్య శిక్షణ కోసం "ఎన్ విడియా" సంస్థతో ప్రభుత్వం కీలక ఒప్పందం

**10 వేల మంది విద్యార్థులకు శిక్షణ, 500 ఏఐ స్టార్టప్ లకు లబ్ధి**

**మంత్రి నారా లోకేష్ సమక్షంలో అవగాహన ఒప్పందం**

ప్రజాభూమిప్రతినిధి,ఉండవల్లి:

దేశంలోనే ఏఐ ఆధారిత పరిశోధన, నవీన ఆవిష్కరణలు, నైపుణ్య అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగ్రామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) యూనివర్సిటీ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఏఐలో యువతకు నైపుణ్య శిక్షణ సహా ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించేలా ప్రపంచ ప్రఖ్యాత ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) కంప్యూటింగ్ సంస్థ "ఎన్ విడియా(NVIDIA)"తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉన్నత విద్య అధికారులు, ఎన్ విడియా(NVIDIA) ప్రతినిధులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా 10వేల మంది విద్యార్థులకు ఏఐలో నైపుణ్య శిక్షణ అందించనున్నారు. దీంతో పాటు 500 ఏఐ ఆధారిత స్టార్టప్ ల అభివృద్ధికి మద్దతు ఇవ్వనున్నారు. గతేడాది అక్టోబర్ లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. ఎన్ విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ తో ముంబైలో సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటుచేయబోయే ఏఐ యూనివర్సిటీకి సహకరించాల్సిందిగా కోరారు. ఇందుకు హువాంగ్ సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో ఎన్ విడియాతో ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఆంధ్రప్రదేశ్ ను ఏఐ పరిశోధనల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంఈ ప్రాజెక్టులో భాగంగా ప్రముఖ ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాలతో రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు ఆధునిక ఏఐ నైపుణ్యాలను అందించనున్నారు. రాబోయే సంవత్సరాల్లో 10 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, 500 ఏఐ ఆధారిత స్టార్టప్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏఐ యూనివర్సిటీకి అత్యాధునిక కంప్యూ టింగ్ వనరులు, సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్ లు, హార్డ్‌వేర్ సామర్థ్యాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. పరిశ్రమలు, ప్రభుత్వం, విద్యా రంగం మధ్య బలమైన భాగస్వామ్యానికి ఈ ఒప్పందం వేదికగా మార నుంది. విద్యార్థులకు ప్రాజెక్ట్‌లు, పరిశోధన, మార్కెట్ అవకాశాలు, మెంటార్‌షిప్ వంటి అనేక అవకాశాలను కల్పించనున్నారు. ముఖ్యంగా ఏఐ, స్టార్టప్‌ల అభివృ ద్ధికి ఇది బలమైన వేదికగా నిలవనుంది. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అడ్వాన్స్డ్ ఏఐ రీసెర్చ్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ప్రభు త్వ లక్ష్యానికి ఈ ఒప్పందం కీలకమైన ముందడుగు కానుంది.



ఈ కార్యక్రమంలో "ఎన్ విడియా(NVIDIA)" సౌత్ ఏసియా ఎండీ విశాల్ దూపర్, స్ట్రాటజిక్ బిజినెస్ డైరెక్టర్ గణేష్ మహబాల, ఏవీపీ ప్రైమస్ పార్ట్ నర్ శ్రీమతి సుమన్ కసానా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఎస్ హెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధు మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# జైలు నుంచి బయటకు వచ్చి తొడగొట్టి చెప్పాను.. ఆలేరు సభలో రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,ఆలేరు:-

నన్ను జైలుకు పంపిన వారిని గద్దె దించుతానని శపథం చేశానని, ఆ విధంగా తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆలేరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, "నాకు ఇతర కోరికలేమీ లేవు. నన్ను జైలుకు పంపిన వ్యక్తిని పదవి నుంచి తొలగించాలనుకున్నాను. పట్టుదలతో వారిని గద్దె దించడమే కాకుండా, ఆ కుర్చీలో కూడా కూర్చున్నాను. నా జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నాను. ఇకపై మీ (ప్రజలు) లక్ష్యాలను నెరవేర్చడానికే ఒక సోదరుడిగా కష్టపడతాను. నన్ను జైల్లో పెట్టిన వ్యక్తిని పడగొడతానని జైలు నుంచి బయటకు వచ్చిన రోజే తొడగొట్టి చెప్పాను" అని గుర్తు చేసుకున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలో పర్యటించి, సుమారు రూ.1500 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. అదే సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి గురించి మాట్లాడుతూ, "యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు స్వేచ్ఛగా నిద్రించేలా, ఆటోలు యథావిధిగా నడిచేలా చర్యలు తీసుకుంటాం.

మిగతా 2లో

## జైలు నుంచి బయటకు వచ్చి తొడగొట్టి చెప్పాను

మొదటిపేజీ తరువాయి

యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిర్మాణానికి 60 కిలోల బంగారం కేటాయించాలని నిర్ణయించాం. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో తెలంగాణలో యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైటీడీఏ) ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను విశ్వవిద్యాలయ స్థాయి కి అభివృద్ధి చేస్తాం" అని ముఖ్యమంత్రి వివరించారు."ఎవరు అడ్డుపడినా మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతాం. నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. దేశంలో సబర్మతి, గంగా నదులను ప్రక్షాళన చేయగలిగినప్పుడు, మూసీ నదిని ఎందుకు శుద్ధి చేయకూడదు?" అని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం బెంగళూరు, చెన్నై, ఢిల్లీ నగరాలతో పోటీ పడదని, టోక్యో, న్యూయార్క్ నగరాలతోనే పోటీ పడి అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. "బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నవారా నన్ను ప్రశ్నించేది? వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని చెప్పి అక్కడి ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు.

# సంపాదకీయం

## ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య గొడవకు కారణం ఏంటి..?




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అలాగే టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మధ్య గొడవ రోజురోజుకీ వివాదంగా మారుతుంది. ఒకప్పుడు ఎన్నికలకు ముందు డోనాల్డ్ ట్రంప్ విజయానికి కృషిచేసిన ఎలాన్ మ స్క్ ఆయనతో గొడవలు పెట్టుకుంటున్నారు. అసలు వీళ్ళిద్దరి మధ్య గొడవలు ఎందుకు జరుగుతున్నాయి. పాలు తేనెల కలిసిపోయిన వీళ్ళిద్దరి బంధంలో విషపు చుక్క వేసింది ఎవరు..? అన్యోన్యంగా సాగిపోతున్న వీరిద్దరి బంధం విడిపోవడానికి కారణం ఏమిటి..? ఇలాంటి విషయాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం. డోనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రావడా నికి ఎలాన్ మస్క్ ఎంతో ప్రయ త్నించారు. నిజానికి గత ఎన్ని కల్లో ట్రంప్ ఓడిపోవడానికి ప్రధా నంగా ట్విట్టర్ ప్రధాన పాత్ర వహించింది అని అప్పటి రాజకీయ వర్గాలు చెబుతుం టాయి.ఒక దశలో డోనాల్డ్ ట్రంప్ ట్విట్టర్ ఖాతాను సైతం ట్విట్టర్ బ్లాక్ చేసింది. దీనితో ట్రంప్ ను నైతికంగా దెబ్బ కొట్టడంతో, బైడెన్ విజయం సులభతరం అయ్యింది అని చెప్పవచ్చు. ట్రంప్ ఓటమి అనంతరం జరిగిన పరిణామాల్లో ముఖ్యంగా, ట్విట్టర్ ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేయడంతో పాటు, దాని పేరు కూడా ఎక్స్ అని మార్చాడు. అంతేకాదు డోనాల్డ్ ట్రంప్ ఖాతాను పునరుద్ధరించాడు. ఇలా గత ఎన్నికల్లో ట్రంప్ విజయానికి ఎలాన్ మస్క్ ఎంతో సహకరించారు. అంతేకాదు మస్క్ తన ట్విట్టర్ ఖాతాలో నేరుగా డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ పై విమర్శలు చేశారు. ఇది ఎంతగానో ఎన్నికల్లో ప్రభావం చూపింది. ట్రంప్ విజయం అనంతరం ఎలాన్ మస్క్ ను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తూ ఆయన ఆధ్వర్యంలో డోజ్ అనే ఒక విభాగం కూడా ఏర్పాటు చేసి అమెరికా అభివృద్ధికి ప్రణాళికలు వేసే బాధ్యత అప్పగించారు.అయితే ప్రస్తుతం వీరిద్దరి మధ్య వివాదానికి కారణమైన వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్ గురించి తెలుసుకుందాం. ఈ బిల్లు 4 ట్రిలియన్ డాలర్ల విలువైన పన్నులు ఖర్చులను తగ్గిం చేందుకు ట్రంప్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా లక్ష్యం ప్రధానంగా రక్షణ ఖర్చులను పెంచడంతో పాటు 2017 లో ప్రవేశపెట్టిన పన్ను కోతలను కూడా కొనసాగించడం, సామాజిక భద్రత కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చులను తగ్గించడం వంటివి ఇందులో ఉన్నాయి. ముఖ్యంగా ఈ బిల్లులో ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను కూడా రద్దు చేయడం వంటివి ఉన్నాయి. ఒకవేళ ఈ బిల్లు ప్రవేశపెట్టినట్లయితే ఎలాన్ మస్క్ కు సంబంధించిన టెస్లా కంపెనీకి పలు రాయితీలు రద్దు అయ్యే అవకాశం ఉంది. మరోవైపు ఎలాన్ మస్క్ ప్రాతినిధ్యం వహిస్తున్న డోజ్ సంస్థ కార్యకాలం 133 రోజులు మాత్రమే ఉండటంతో అది కాస్త ముగిసింది. అయితే డోజ్ కార్యకాలం పొడిగించాలని మస్క్ డిమాండ్ చేశాడు. దీనికి వైట్ హౌస్ వర్గాలు ససేమిరా అన్నాయి. ఫలితంగా మస్క్ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నాడు.ఇటీవల మస్క్ మాట్లాడుతూ...తన మద్దతు లేకపోతే ట్రంప్ గెలిచేవారు కాదని విమర్శించారు. దీనికి స్పందిస్తూ ట్రంప్ కూడా మస్క సహాయం లేకుండా తాను పెన్సిల్వేనియా గెలిచే వాడినని ధీమాగా చెప్పారు. అంతేకాదు అతను నన్ను మోసం చేశాడు అని, తాను అతనికి ఎంతో సహాయం చేశానని చెప్పుకొచ్చాడు. దీనికి తోడు ఎలాన్ మస్క్ కంపెనీలపై చర్యలు తీసుకుంటానాని తన సోషల్ మీడియా ప్లాట్ ఫారం ట్రూత్ పోస్ట్ లో చెప్పుకొచ్చారు.

## ఉగ్ర కుట్రలను సాగనివ్వం

మొదటిపేజీ తరువాయి

పహల్గామ్ దాడిలో ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన ఆదిల్ హుస్సేన్ అనే పోనీవాలాను ఆయన స్మరించుకున్నారు. "కుటుంబ పోషణ కోసం కష్టపడే ఆదిల్ హుస్సేన్‌ను కూడా ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై మా పోరాటం ఆగదు. పాకిస్థాన్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు తిప్పికొడుతూనే ఉంది. ఉగ్ర కుట్రలకు మేం దీటుగా సమాధానమిస్తున్నాం" అని మోదీ తెలిపారు."కశ్మీర్‌లో పర్యాటకాన్ని నాశనం చేయాలనే దురుద్దేశంతో, దేశంలో అలజడి సృష్టించాలనే లక్ష్యంతోనే పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయకుల ప్రాణాలు తీశారు. దీనికి ప్రతీకారంగానే 'ఆపరేషన్ సిందూర్' ద్వారా మన సత్తా ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను మన బలగాలు నేలమట్టం చేశాయి. పాక్ నాయకత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు చేసినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరు" అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

ఇంజినీరింగ్ అద్భుతం చినాబ్ వంతెన

"ఈఫిల్ టవర్ కంటే ఎత్తైన చినాబ్ వంతెనను మనం నిర్మించుకున్నాం. ఇది భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి, సంకల్పానికి ప్రతీక" అని ప్రధాని కొనియాడారు. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం ఒక ప్రధాన పర్యాటక ఆకర్షణగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఈ వంతెన నిర్మాణంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. అయినప్పటికీ, మాతా వైష్ణోదేవి ఆశీస్సులతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో కశ్మీర్ కూడా భారత రైల్వే నెట్‌వర్క్‌తో పూర్తిగా అనుసంధానమైంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రైలు ప్రయాణం అనేది ఇప్పుడు వాస్తవరూపం దాల్చింది. ఈ రోజు కోసం ఎన్నో తరాలు ఎదురు చూశాయి" అని ప్రధాని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఓ ఆసక్తికర విషయాన్ని ప్రధాని పంచుకున్నారు. "సీఎం ఒమర్ అబ్దుల్లా గారు 8వ తరగతి చదువుతున్నప్పటి నుంచే ఈ ప్రాజెక్ట్ గురించి కలలు కన్నారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ఆ కలను నెరవేర్చింది" అని మోదీ తెలిపారు. ఈ వంతెన ప్రారంభోత్సవం కశ్మీర్ అభివృద్ధిలో నవశకానికి నాంది పలుకుతుందని ఆయన అన్నారు.

## కృష్ణా-గోదావరి డెల్టాకు తక్షణం నీరివ్వండి

మొదటిపేజీ తరువాయి

. ఆ నీటితో 3, 4 ఏళ్లు కరువొచ్చినా వాటర్ మేనేజ్మెంట్ జరగాలి. క్రాప్ ప్యాట్రన్ మార్చి... తడి-ఆరుతడి పంటల సాగుకు యాక్షన్ ప్లాన్ రూపొందించండి.జల సంరక్షణ కోసం వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు నిర్మించాలి.' అని చెప్పారు. పోలవరం-బనకచర్లకు త్వరలో టెండర్లుపోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి అటవీ-పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితరాలు అన్నీ అనుకున్న సమయానికల్లా జరగాలని, భూసేకరణకు కూడా సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ విధానంలో పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని చెప్పారు. అలాగే, టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం ఈ నెలాఖరు కల్లా పూర్తి కావాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. బనకచర్లకు రుణ సమీకరణ ఇలా : జలహారతి కార్పొరేషన్ కింద పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా, దీనికోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం ప్రతిపాదనలు పంపించింది. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే రూ.81,900 కోట్ల వ్యయంలో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు.

అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు సమకూర్చుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు, హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ ఏడాది చివరికల్లా డయాఫ్రమ్ వాల్ :మరోవైపు పోలవరం ప్రాజెక్టు సివిల్ నిర్మాణం పనులు ఇప్పటి వరకు 81.70 శాతం పూర్తయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 3.84 శాతం పనులు మాత్రమే చేయగా, 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలో 5.93 శాతం పనులు జరగడం విశేషం. డయాఫ్రమ్ వాల్ 64 శాతం, బట్రెస్ డ్యామ్ 91 శాతం, ఇసుక గట్టి పరిచే వైబ్రో కంప్రాక్షన్ పనులు 54 శాతం పూర్తయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికల్లా డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి కానుంది. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు పనులు అనుకున్న సమయానికి పూర్తయ్యేలా కాంట్రాక్టర్లతో చర్చించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.సమీక్ష సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, సీఎం కార్యదర్శి రాజమౌళి, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, సీసీ ఎల్ ఏ జయలక్ష్మి హాజరయ్యారు

## రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఆర్బీఐ

మొదటిపేజీ తరువాయి

భారత ఆర్థిక వ్యవస్థ బలంగా, స్థిరంగా కొనసాగుతోంది. ప్రప ంచ వ్యాప ్తంగా అనిశ్చితులు నెలకొన్నా భారత్ వేగంగా వృద్ధి చెందుతోంది. కనుక పెట్టుబడిదారులకు మన దేశంలో అపార అవకాశాలు ఉన్నాయి.




2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.5శాతంగా నమోదయ్యే అవకాశం ఉంది. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదు కావచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధి రేటు వరుసగా 6.6శాతం, 6.4శాతం ఉండవచ్చు.ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. కనుక 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాలను 4శాతం నుంచి 3.7శాతానికి తగ్గే అవకాశం ఉంది.బ్యాంకుల వద్ద నగదు నిల్వల (సీఆర్ఆర్) నిష్పత్తిని 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నాం.రూ.2.5 లక్షల కోట్ల మేర బ్యాంకు నిధులను విడుదల చేయనున్నాం. దీని వల్ల బ్యాంకులు మరిన్ని రుణాలు మంజూరు చేసేందుకు వీలు కలుగుతుంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు రూ.9.5 లక్షల కోట్లు ద్రవ్యాన్ని ఆర్థిక వ్యవస్థలోకి తీసుకొచ్చాం.భారత్‌లో విదేశీ మారక నిల్వలు 691.5 బిలియన్ డాలర్ల మేర ఉన్నాయి. అందువల్ల మరో 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి. ఈక్విటీల్లో లాభాల స్వీకరణకు మొగ్గుచూపతుండడమే ఇందుకు కారణం. ప్రస్తుతం విదేశీ పెట్టుబడులు 1.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.ఇన్కమ్ డేటా ఆధారంగా భవిష్యత్‌లో కీలక వడ్డీ రేట్లను నిర్ణయిస్తాం.ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో ఆర్‌బీఐ విజయం సాధించిందని భావించవచ్చు.మార్కెట్లకు భరోసా కల్పించడం కోసమే మేము రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు, సీఆర్ఆర్ 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గించాం.వడ్డీ రేట్ల తగ్గింపు వృద్ధిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. అయితే ఈ ప్రభావం 2026 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి కనిపిస్తుంది.సీఆర్ఆర్ తగ్గింపు వల్ల బ్యాంకులు రుణాలు ఇచ్చే అవకాశం పెరుగుతుంది.జీడీపీ వృద్ధి రేటు 7-8 శాతం ఉంటుందని అంచనా వేస్తున్నాం.దేశాభివృద్ధికి అవసరమైన ఎలాంటి చర్యలు తీసుకోకవడానికైనా మేము వెనుకాడం.

హౌసింగ్‌లోన్‌పై వడ్డీ రేట్లు 7.5శాతం తగ్గింపు

రెపోరేటు తగ్గించడం వల్ల గృహ రుణాల వడ్డీరేట్లు 7.5 శాతంతో పాటు వెహికల్, పర్సనల్ లోన్లపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంటే రుణాలు తీసుకున్న వారందరికీ ఇది శుభవార్తగా చెప్పుకోవచ్చు. అంతేకాదు నెలవారీ వాయిదాలు (ఈఎంఐలు) తగ్గుముఖం పడతాయి. ఇకపోతే ప్రతి 2 నెలలకోసారి జరిగే ద్రవ్య విధాన కమిటీ సమావేశం జరుగుతుంది. ఈనెల 5న జరిగిన ప్రస్తుత ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిరేటు అంచనాలు, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలపై విస్తృతంగా చర్చించిన తర్వాత రెపో రేట్లు తగ్గింపునకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ రెపోరేటు తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తుంది అని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. దేశ ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. మరోవైపు వడ్డీ రేట్ల తగ్గింపు ప్రకటనతో దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ట్రేడ్ అవుతున్నాయి.

ప్రపంచ సవాళ్లున్నా భారత్ వృద్ధిపథంలోనే: ఆర్బీఐ గవర్నర్

ప్రపంచ ఆర్థిక పరిస్థితి ఇంకా కొంత బలహీనంగానే ఉందని...ప్రపంచ వాణిజ్య అంచనాలను కూడా తగ్గించారని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా గుర్తుచేశారు. అయినప్పటికీ భారతదేశం వేగంగా వృద్ధి చెందుతూనే ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థకు ఎలాంటి ఢోకా లేదు అని చెప్పుకొచ్చారు. భారతదేశ ఆర్థిక బలానికి ఐదు కీలక రంగాల్లోని పటిష్టమైన ఆర్థిక స్థితిగతులే కారణంగా పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ స్థానిక, విదేశీ పెట్టుబడిదారులకు అపారమైన అవకాశాలను అందిస్తోంది. మనం ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్నాం. భవిష్యత్తులో మరింత వేగంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం అని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ఈ నిర్ణయం దేశ ఆర్థిక ప్రగతికి మరింత దోహదపడుతుంది అని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.5 శాతంగా నమోదయ్యే చాన్స్ ఉందని... తొలి క్వార్టర్‌లో 6.5 శాతం, రెండో క్వార్టర్‌లో 6.7శాతం జీడీపీ నమోదు అవ్వొచ్చని చెప్పుకొచ్చారు. ఇక మూడు, నాలుగు క్వార్టర్‌లో వృద్ధి రేటు వరుసగా 6.6 శాతం, 6.3శాతం ఉండొచ్చని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అంచనా వేస్తున్నారు.

## 8 జిల్లాలతో 'విశాఖ ఎకనమిక్ రీజియన్'

మొదటిపేజీ తరువాయి

20,000 హెక్టార్ల పరిధిలో పరిశ్రమలు, 80 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయ సముదాయం, 60 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో గోదాములు అదనంగా సమకూరతాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.సముద్ర తీరం – సంపద నిలయం : 'మూలపేట-విశాఖపట్నం, విశాఖపట్నం-కాకినాడ మధ్య బీచ్ రహదారులు నిర్మిస్తాం. వీటిని జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. సముద్ర తీరం సంపద నిలయం దానిని మరింత వినియోగించుకునేలా చూడాలి. పర్యాటకాన్ని పరిశ్రమగా గుర్తించాం, నూతన పాలసీ పెట్టుబడిదారులకు ఎంతో అనుకూలం. భవిష్యత్ అవసరాల దృష్ట్యా యువతకు నిరంతరాయంగా నైపుణ్య శిక్షణ అందిస్తాం. వర్క్ ఫ్రమ్ హోమ్ - నాలెడ్జ్ ఎకానమి అవుట్ సోర్సింగ్ విధానాలు అవలంభిస్తున్నాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కింద 20 లక్షల మందికి అవకాశం కల్పించాలని ప్రయత్నిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి అన్నారు. సమీక్షలో చర్చించిన మరికొన్ని అంశాలు :దేశంలోని టాప్ 3 స్టీల్ పరిశ్రమలతో స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దడం... అలాగే పెట్రో కెమికల్స్, గ్యాస్ గ్రిడ్, పోర్టుల అభివృద్ధి, పెట్రోకెమికల్స్-మెడికల్ టెక్, షిప్ బిల్డింగ్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, క్లీన్ టెక్, లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫాక్చరింగ్‌పై దృష్టి పెట్టాలని నిర్ణయం.వచ్చే 7 ఏళ్లలో ఐటీ రంగంలో కనీసం 4 నుంచి 5 లక్షల ఉద్యోగాల కల్పన జరిగేలా లక్ష్యం. డేటా సెంటర్లు, స్టార్టప్‌లు-ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రస్తుతం కొనసాగుతున్న 4 రైల్వే ప్రాజెక్టులతో పాటు అదనంగా 2032 కల్లా మరో 7 కొత్త రైల్వే ప్రాజెక్టులు పూర్తిచేయడం.మాన్యుఫాక్చరింగ్ నోడ్స్, పోర్టులకు అనుకూలించేలా కొత్తగా 9 రోడ్డు ప్రాజెక్టులు చేపట్టడం. 2028-30 కల్లా 77 కి.మీ. మేర నిర్మించే వైజాగ్ మెట్రో ప్రాజెక్టుపై చర్చించారు.

ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శం : '1998లో విద్యుత్ సంస్కరణలు దేశంలోనే తొలిసారిగా తీసుకువచ్చాం. 2014లో రెన్యువబుల్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చాం. ఇప్పుడు అదే అత్యంత చవకైన విద్యుత్ ఉత్పత్తికి అవకాశం కల్పించింది. టెక్నాలజీ పరిధి పెరిగింది. దీనిని విద్యుత్ రంగంలో వినియోగించే అద్భుతాలు సాధించాం. ఇప్పుడు ప్రజలే ఉత్పత్తిదారులు-వినియోగదారులుగా చేసేలా నూతన విధానాలు అమలు చేస్తున్నాం. ఎవరి విద్యుత్ వాళ్లే ఉత్పత్తి చేసుకుంటే విద్యుత్ సరఫరా నష్టాలు అనేవి ఉండవు. ఈవీ వాహనాలకు అందరూ మళ్లితే రవాణా ఖర్చులు కూడా పూర్తిగా తగ్గిపోతాయి.

సోలార్, విండ్ పవర్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇందుకుతగ్గ వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఆశయం నెరవేరేందుకు నీతి ఆయోగ్ సహకారం కూడా కోరుతున్నాను.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా ప్రణాళికలు :ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ ట్రాన్సిషన్ రోడ్ మ్యాప్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - నీతి ఆయోగ్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో అవగాహనా ఒప్పందం కుదిరింది.ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 27.3 గిగావాట్లుగా ఉంది.రాష్ట్రంలో 2019లో 55.6 బిలియన్ యూనిట్లుగా ఉన్న విద్యుత్ డిమాండ్ 2025 నాటికి 69.7 బి.యూ.కు చేరింది.

ఇందులో పరిశ్రమలో రంగంలో 4.8 శాతం, గృహ వినియోగానికి 5.1 శాతం మేర డిమాండ్ పెరిగింది. వచ్చే ఏడాదికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 88.6 బి.యూ నుంచి 2035 నాటికి 163.9 బి.యూ. కు చేరుకోనుంది. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జి పాలసీ కింద 2029 నాటికి 78.50 గిగావాట్ల సోలార్ విద్యుత్, 35 గిగావాట్ల విండ్, పంప్డ్ స్టోరేజ్ 22 గిగావాట్లు, గ్రీన్ హైడ్రోజన్ 1.50ఎంఎంపీటీఏ, బ్యాటర్ స్టోరేజ్ 25 గిగావాట్లు, ఎథనాల్ 1,500 కెఎల్‌పీడీ, 5,000 ఈవీ చార్జింగ్ స్టేషన్లు, 10,000 టీపీడీ బయో సీఎన్జీ-సీబీజీ లక్ష్యం.• క్లీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి ఇప్పటిదాకా రూ.5.78 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీంతో 57.7 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యం, సీఎస్ విజయానంద్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## వేపగుంట ప్రాంతానికి చెందిన గంగిరెడ్లు, ఎరుకల కాలనీల్లో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేపగుంట ప్రాంతానికి చెందిన గంగిరెడ్లు కాలనీ మరియు ఎరుకల కాలనీల్లో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించ బడినది ఈ ఆపరేషన్‌ను పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది సిబ్బంది తో బృందాలుగా ఏర్పడి, సదరు ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయబడినది ఈ తనిఖీల సందర్భంగా సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు లేని 12 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నరు. ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణకు ఈ తనిఖీలు భాగంగా నిర్వహించబడ్డాయి ఇక ప్రాంత ప్రజలతో మమేకమై ఇన్స్పెక్టర్ వారి కుటుంబ భద్రత యువత అభివృద్ధి అంశాల్లో పలు సూచనలు చేశారు. ముఖ్యంగా సదరు కాలనీ ల్లోని నివాసితులు ఏవైనా అనుమానాస్పద లేదా అవాంఛనీయ సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసుల కు సమాచారం ఇవ్వా లన్నారు పిల్లలను చదువులో ముందుకు నెట్టాలని, అవసర మైతే హాస్టల్‌లో చేర్చడానికి పోలీస్ శాఖ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా క్రమశిక్షణతో ఉన్నట్లయితే వారి కుటుంబ అభివృద్ధి తప్పక జరుగు తుందని గుర్తు చేశారు చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనవద్దని అటువంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తును దెబ్బతీసే అవకాశం ఉందని హితవు పలికారు ఈ సందర్భంగా కాలనీ ప్రజలు పోలీసుల వేగవంతమైన స్పందన, కట్టుదిట్టమైన తనిఖీలపై హర్షం వ్యక్తం చేశారు. పోలీసుల నిరంతర కృషి, ప్రజల భద్రతపై చూపుతున్న నిబద్ధతను ప్రశంసించారు ఈ క్రింది విధంగా పోలీస్ శాఖ ప్రజలకు సందేశం ఇస్తోంది:“మీలోనే భద్రత – మాతో ఉండండి సమాచారం ఇచ్చి సహకరించండి

## బ్రాండ్‌ఎక్స్ 2 బస్సు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: సిఐటియు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



బస్సు ప్రమాదంలో గాయాల పాలైన మహిళా కార్మికులను అచ్చుతాపురం ఆసుపత్రిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము పరామర్శించడం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు ఏ షిఫ్ట్ బ్రాండెఎక్స్ టు విధులకు హాజరవుతున్న దార్లపూడి, ఎటికోప్పాక, పద్మనాభపేట, పులపర్తి, కృష్ణాపురం గ్రామాలకు చెందిన బ్రాండ్ ఎక్స్ మహిళా కార్మికులు బస్సు స్టీరింగ్ లోపం వలన బస్సు కృష్ణాపురం వద్ద తిరగబడిపోయింది దీంట్లో సుమారు 30 మంది మహిళా కార్మికులు గాయాల పాలయ్యారు వీరిని నలుగురిని అనకాపల్లి తరలించగా మిగతా వారిని అచ్యుతాపురం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు వీరిలో తవ్వ. లక్ష్మి ,పార్వతి, మౌనిక ,లక్ష్మి, టి .దుర్గా, సురకట్ల. వెంకటలక్ష్మి, అల్లు.లక్ష్మి తీవ్ర గాయాలు పాలయ్యారు వీటితోపాటు మరి కొంతమందికి గాయాలయ్యాయి వీరికి మెరుగైన వైద్య సేవలు అందించి కోరుకునేంతవరకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, ఇటువంటి ప్రమాదాలు జరగకుండా కండిషన్లో ఉంచి బ్రాండ్‌ఎక్స్ కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు.

## విశాఖఉక్కు పరిశ్రమలో తొలగించిన 4500 కాంట్రాక్ట్ కార్మికులకు తిరిగి విధులలో చేర్చుకోవాలి

### విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ కేంద్ర కార్మిక సంఘాలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు పరిశ్రమలో తొలగించిన 4500 మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణ విధులలో చేర్చుకోవాలని కోరుతూ జూన్ 9న కాకినాడ కలెక్టరేట్ మరియు మున్సిపల్ కేంద్రాలలో జరిగే ధర్నాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టు యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు అధ్యక్షతన సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన కేంద్ర కార్మిక సంఘాల సమ్మోహక సమావేశం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, ఐ.ఎన్.టి.యు.సి ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజేషన్ సెక్రటరీ తాళ్లురి రాజు, ఏ.ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు అంజిబాబు, ఏఐటియుసి నగర అధ్యక్షులు తోకల అన్నవరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చర్యలు వేగవంతం అయ్యాయని, అందులో భాగంగానే కేంద్రం ఆదేశాల మేరకు పరిశ్రమలో పనిచేస్తున్న 4500 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారని, సొంత ఘనులు కేటాయించకుండా నష్టాలకు ఉద్యోగులే బాధ్యులని కూటమి ఎమ్మెల్యేలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తక్షణం తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను విధులలోకి తీసుకునేంతవరకు పోరాటాలకు కాకినాడ జిల్లా ప్రజలు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు జూన్ 9 వ తేదీన కాకినాడ కలెక్టరేట్ మరియు అన్ని మున్సిపల్ కేంద్రాలలో ఆందోళనలు భారీ స్థాయిలో నిర్వహించాలని ప్రజాస్వామిక వాదులకు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోరే వారందరూ, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సన్నాహక సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలక రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, ఏఐసీసీటియు నాయకులు నరసరాజు, ఐ.ఎఫ్.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు గుబ్బల ఆదినారాయణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రఘువులు పాల్గోన్నారు.

## స్టీల్ ప్లాంట్ రక్షణకై రక్తదానం

### రక్తదాన శిబిరం గోడ పత్తులను ఆవిష్కరించిన స్టీల్ సిఐటియు నాయకులు

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకై రక్తదానం చేద్దామని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ అన్నారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో 8 వసారి జరుగుతున్న రక్తదానం గోడపతులను స్టీల్ సిఐటియు నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జె అయోధ్య రామ్ మాట్లాడుతూ గడచిన ఏడుసార్లు రక్తదానం చేసి స్టీల్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ 100% వ్యూహాత్మక అమ్మకానికి వ్యతిరేకంగా గడచిన 1600 రోజులుగా ఐక్య పోరాటాలతో ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చుకోవాలని పోరాటం చేస్తున్నామని ఆయన అన్నారు. కానీ ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించి కార్మికుల జీవితాలను, ప్లాంట్ భవిష్యత్తును మరింత సంక్షోభంలోకి నెట్టే విధంగా చర్యలు చేపడుతోందని ఆయన వివరించారు. ఈ సమయంలో కార్మిక వర్గం మరింత ఐక్యంగా తమ రక్తాన్ని కూడా దానం చేసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళవలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. కనుక పెద్ద ఎత్తున కార్మిక వర్గం ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరం నిర్వాహకులు బి అప్పారావు మాట్లాడుతూ గడచిన ఏడు సంవత్సరాల లో మనందరం కలిసి చేసిన రక్తదానం ద్వారా అనేకమందికి రక్తం అవసరాలను తీర్చగలిగామని ఆయన వివరించారు. జూన్ 14 ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఉక్కునగరం ( సి డబ్ల్యూ సి–1) అంబేద్కర్ కళాక్షేత్రంలో దీనిని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. దీనిలో స్టీల్ కుటుంబీకులు మరియు స్టీల్ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన అభ్యర్థించారు. ఈ మహోన్నత ఆశయంలో స్టీల్ కార్మిక వర్గం ముందు పీఠిన నిలిచారని ఆయన వివరించారు. ఇప్పటికే అనేకసార్లు రక్తదానం చేసిన వారీగా స్టీల్ కార్మికులు గుర్తింపు పొందారని ఆయన అన్నారు. కనుక రక్తదానం చేయడానికి పెద్ద ఎత్తున కార్మిక వర్గం సిద్ధం కావాలని ఆయన అభ్యర్థించారు ఈ కార్యక్రమం లో స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాస రాజు, కె గంగాధర్,విడివి పూర్ణచంద్ర రావు,కె శ్రీనివాస్,సూరిబాబు శ్రీనివాసరెడ్డి,బొంజు బాబు, పిజికె రాజు, కోయిలాడ శ్రీనివాస్ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

## బుడమేరు వరద నివారణ పనులను వేగవంతం చేయండి

**- అధికారులూ నిరంతరం పర్యవేక్షించండి- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, వర్షాకాలం నేపథ్యంలో బుడమేరు వరద శాశ్వత నివారణకు సంబంధించి చేపట్టిన ఫ్లడ్ డ్యామేజ్ రెస్టోరేషన్ (ఎఫ్‌డీఆర్), ఇతర పనులను యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ జి.కొండూరు మండలం వెలగలేరు వద్ద రెగ్యులేటరీ, బుడమేరు దానికి సంబంధించిన పులివాగు, బుడమేరు డైవర్షన్ ఛానల్ ప్రాంతంలో అధికారులతో కలిసి పర్యటించారు. ఇప్పటికే చేపట్టిన పనులు, వాటిలో పురోగతి, ఇంకా అవసరమైన సమయంతో పాటు క్యాచ్ మెంట్ ఏరియా, గండ్లు పడిన ప్రాంతాలు తదితరాలకు సంబంధించి మ్యాపులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. బుడమేరు వరదలకు శాశ్వత పరిష్కారంగా ఏజెన్సీ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించి, వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశాలిచ్చారు. రిటైనింగ్ వాల్ నిర్మాణ



పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అదనపు మెషినరీ, సిబ్బందిని సమకూర్చుకోవాలని ఆదేశించారు. రోజువారీ వర్క్ షెడ్యూల్ ప్రకారం పనుల పూర్తికి కృషి చేయాలని, నిరంతరం పనుల పరోగతిని సమీక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఇరిగేషన్ ఎస్ఈ ఆర్.మోహన్‌రావు, విజయవాడ స్పెషల్ డివిజన్ ఈఈ పి.గంగయ్య తదితరులుపాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ.. తొలిరోజు ప్రశాంతం- సెషన్-1లో 87.65 శాతం మంది అభ్యర్థుల హాజరు

**- ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ఠ భద్రత**
**- నిరంతర పర్యవేక్షణతో సజావుగా పరీక్షల నిర్వహణ**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజభూమి ప్రతినిధి,విజయవాడ:

మెగా డీఎస్సీలో భాగంగా తొలిరోజు శుక్రవారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన సెషన్–1లో 1,150 మంది అభ్యర్థులకుగాను 1,008 (87.65 శాతం) మంది హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నగరంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పీఎస్‌సీఎంఆర్)లోని



పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందిలేకుండా ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే మెగా డీఎస్సీ పరీక్షలు రాసేందుకు దాదాపు 30 వేల మందికి ఏర్పాట్లు చేశామని, జిల్లా పరిధిలోని పది పరీక్షా కేంద్రాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని వెల్లడించారు. తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరం, నీడ సౌకర్యం వంటివాటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) కావడంతో సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా ప్రత్యేక బృందాలతో డెస్క్‌టాప్, పవర్ బ్యాకప్ వంటివాటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసు శాఖ భాగస్వామ్యంతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలుతీసుకోవడం జరిగిందని.. తిరువూరు, మైలవరం వంటి ప్రాంతాలకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## ఒత్తిడి రహిత జీవితానికి యోగా- జీవనశైలి వ్యాధుల నుంచి యోగా రక్షణ కల్పిస్తుంది

**- బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో విజయవంతంగా న్యాయవాదుల థీమ్ యోగా**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభుమిప్రతినిధి,విజయవాడ:

ఒత్తిడి రహిత జీవితానికి యోగా ఉపయోగపడుతుందని.. డయాబెటీస్, హైపర్ టెన్షన్, స్థూలకాయం వంటి జీవనశైలి రుగ్మతల నుంచి యోగా రక్షణ కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.యోగాంధ్ర–2025 మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం విజయవాడలోని బీఆర్‌టీఎస్ యోగాస్ట్రీట్ నందు జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ బార్ అసోసియేషన్ భాగస్వామ్యంతో లాయర్ల థీమ్ యోగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశంతో భారతదేశ వారసత్వ సంపద అయిన యోగాను సమాజంలోని ప్రతి వర్గానికి చేరువచేసేందుకు కృషిచేస్తున్నామని, ఇందులో భాగంగా రోజుకో వర్గ ప్రజలతో థీమ్ యోగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం లాయర్లతో థీమ్ యోగా నిర్వహించినట్లు వెల్లడించారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నిపుణుల



సహాయంతో రూపొందించిన 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌లో చాలా సరళమైన ఆసనాలు ఉన్నాయని.. వీటిని చిన్నాపెద్దా, స్త్రీ పురుషులు అనే తేడా లేకుండా ఎవరైనా చాలా తేలిగ్గా ప్రాక్టీస్ చేయొచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర ద్వారా జూన్ 21 నాటికి కనీసం రెండు కోట్ల మందికి యోగాను నేర్పాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో కనీసం పది లక్షల మందికి యోగాను చేరువచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. చేసే పనిని ధ్యాసతో చేస్తూ మంచి ఫలితాలు వచ్చేందుకు యోగాసనాల ఆచరణ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏకే బాషా, సెక్రటరీ కేవీ రంగారావు, మాజీ కార్యదర్శులు జున్ను శ్రీధర్, పుప్పాల శ్రీనివాసరావు, సభ్యులు పి.జయలక్ష్మి, టి.హరికృష్ణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఓక్కరి దేనా? ఒక్కయునియన్ దే ఏలా ఔతుంది..?

**కూర్చోని మాట్లాడుకోండి.. మాది జర్నలిస్టుల ఫ్రెండ్లీ ప్రభుత్వం**
**జర్నలిస్ట్ లు నష్టపోవద్దు**
**పాలకొల్లు ప్రెస్ క్లబ్ కు శంకుస్థాపన చేసి వచ్చా..**
**పాలకొల్లు ప్రెస్ క్లబ్ నిర్మాణానికి 25 లక్షల హామీ ఇచ్చా..**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు**

ప్రజాభూమి ప్రతి నిధి,విజయవాడ

ప్రెస్ క్లబ్ అందరిదేనని ఒక్క యునియన్ కు ఏలా చెందుతుంది.?మీరందరు కలసి మాట్లాడుకోవాలని జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి నాయకులు జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ ప్రెస్ క్లబ్ ఒక్క యునియన్ చేతిలో ఉందా.. ?అని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అందరు



కలసి కూర్చోని మాట్లాడుకోవాలని ఆయన అన్నారు.పాలకోల్లులో ఈరోజే ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి వచ్చానని అన్నారు. పాలకోల్లు ప్రెస్ క్లబ్ కు 25 లక్షల హామీ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు.అందరిదైతే మరిన్ని ప్రయేజనాలు చేకూరే అవకాశం ఉందన్నారు. అందరు కలసి సమస్యకు పరిష్కారం చేసుకోవాలని, కనీస ఆదాయం లేని జర్నలిస్టులు నష్టపోకూడదన్నారు. ఈకార్యక్రమంలో ఎ.పి.ఎం.పి.ఎ. రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ కె నమ్మయ్య,జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ అధ్యక్షులు ఎ.వి.వి.శ్రీనివాసరావు,కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## జూన్ 19న అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ కు శంకుస్థాపన

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**
**అఖండ గోదావరి ప్రాజెక్టుతో గోదావరి పరిసర ప్రాంతాల్లో కొత్త సొబగులు:మంత్రి కందుల దుర్గేష్**
**సరికొత్తగా దర్శనమివ్వనున్న హేవలాక్ వంతెన, కడియంనర్సరీలు, నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయం**
**చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని తెలిపేలా ఏర్పాట్లు, సందర్శకులకు మెరుగైన వసతుల కల్పన**
**రాష్ట్రాన్ని పర్యాటక ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్**

అమరావతి/ రాజమహేంద్రవరం:

కేంద్ర ప్రభుత్వ సహకారంతో మంజూరైన ప్రతిష్టాత్మక అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు జూన్ 19న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరిలు శంకుస్థాపన చేయనున్నారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సాస్కి –2024–25 (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) స్కీమ్ ద్వారా మంజూరైన రూ.97 కోట్లతో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కడియం, కొవ్వూరు, నిడదవోలు తదితర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు జరగనున్నాయని



మంత్రి చెప్పారు. పవిత్ర గోదావరి పుష్కరాలలోపే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. తద్వారా గోదావరి పరిసర ప్రాంతాలు సరికొత్త సొబగులు సంతరించుకోనున్నాయని, చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని తెలిపేలా సందర్శకులకు మెరుగైన వసతుల కల్పనతో పాటు మంచి అనుభూతిని అందిస్తామని మంత్రి దుర్గేష్ వివరించారు.

127 ఏళ్ల చరిత్ర గలిగి వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన చారిత్రాత్మక హేవలాక్ బ్రిడ్జిని ఆధునీకీకరిస్తామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. హేవలాక్ వంతెన ప్రాంతంలో జలపాతాలు, గ్లాస్ వంతెనలు, గేమింగ్ జోన్, స్పేస్ థీమ్, అర్బన్ హాట్ క్రాఫ్ట్ బజార్, హ్యాంగింగ్ గార్డెన్స్, హాలోగ్రామ్ జూ, టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనున్నామని వివరించారు.

హేవలాక్ వంతెన పక్కనే ఉన్న పుష్కర్ ఘాట్ ను మరింతగా అభివృద్ధి చేసి అధ్యాత్మిక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని మంత్రి పేర్కొన్నారు. హేవలాక్ వంతెన, పుష్కర్ ఘాట్ రెండింటిని అనుసంధానించి డైనమిక్ టూరిస్ట్ డెస్టినేషన్ గా తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. పుష్కరాల రేవులో ఏడాది పొడవునా పవిత్ర స్నానాలు ఆచరించేలా, అధ్యాత్మికత స్ఫురించేలా, మరింత అధ్యాత్మికత ఉట్టిపడేలా చుట్టూ ఉన్న ఆలయాలను ఆర్కిటెక్చరల్, డిజైన్ లతో సౌందర్యవంతంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు.

భారతదేశపు అతి పెద్ద నర్సరీలో ఒకటైన కడియం నర్సరీకి పర్యాటక శోభ తెచ్చి సమీపంలోని గోదావరి కాలువ తదితర చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలకు పూర్వ వైభవం తేవాలని భావిస్తున్నామని మంత్రి దుర్గేష్ వివరించారు. గోదావరి చుట్టు ప్రక్కల పర్యాటకులు ఆహ్లాదంగా సేదతీరేలా, ప్రశాంతమైన వాతావరణాన్ని ఆస్వాదించేలా, కాలువలో పడవపై షికారు చేసే విధంగా తీర్చిదిద్దనున్నామన్నారు.

అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగి, అద్భుతమైన ప్రాకారాలు, ఆకట్టుకునే ముఖ ద్వారం, ఎత్తైన రాజగోపురంతో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో అలరారుతున్న ప్రముఖ మహిమాన్విత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కోట సత్తమ్మ దేవాలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దనున్నామన్నారు. అదనపు యాత్రికుల వసతి గృహాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఆలయ రాజగోపురం ఆధునికీకరించనున్నామని వివరించారు.

## జాతీయ ఉపకార వేతనానికి రావికంపాడు విద్యార్థి ఎంపిక

### ప్రధానోపాధ్యాయులు భీమరాజు

ప్రజా భూమి,కామవరపుకోట




ఏలూరు జిల్లా కామవరపు కోట మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు ఎనిమిదో తరగతి చదువుతున్న షేక్ మహమ్మద్ రహమాన్ విద్యార్థి 2024 - 25 సంవత్సరములో జరిగిన ఎన్.ఎం.ఎం.ఎస్ ప్రతిభ పరీక్షలో ఉత్తీర్ణత పొంది జాతీయ ఉపకార వేతనానికి ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు చెప్పారు . ఎంపికైన విద్యార్థికి ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున నాలుగు సంవత్సరములకు 48 వేల రూపాయలు స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుంది . ఈ విధంగా ప్రతి విద్యార్థి ఈ జాతీయ ఉపకార వేతన ప్రతిభా పరీక్షలో పాల్గొని విజయాలు సాధించినట్లయితే వారికి జీవితంలో ఆర్థికమైనటువంటి తోడ్పాటు అందుతుందని ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు అన్నారు.ఎంపికైన విద్యార్థికి శిక్షణ ఇచ్చిన తెలుగు ఉపాధ్యాయుడు బిరుదు గడ్డ నాగేశ్వరరావుకు అభినందనలు తెలిపారు . ఎంపికైన విద్యార్థి షేక్ మహమ్మద్ రెహమాన్ ను విద్యా కమిటీ చైర్మన్ బేతిన శ్రీను, గ్రామ సర్పంచ్ వేముల నాగేశ్వరరావు, ఎంపిటిసి కనుమూరి అంజిరెడ్డి గ్రామ పెద్దలుప్రసాదరెడ్డి,పాతూరి రాంబాబు, ఏసుబాబు, తల్లిదండ్రులు,అధికారులు ఉపాధ్యాయులు, అభినందనలు తెలిపారు.

## 9న జిల్లా అంతటా యోగాంధ్ర పై ర్యాలీలు

**-పెద్దఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి- అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశాలు**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరు జిల్లావ్యాప్తంగా ఈనెల 9వ తేదీన యోగాంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రజలందరూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈనెల 9వ తేదీన జిల్లాలోని ప్రతీ గ్రామం, మండల కేంద్రంలో, పట్టణాలు, నగరాలలో భారీ ర్యాలీ లు నిర్వహించాలన్నారు. యోగా సాధనపై ఆసక్తి కలిగిన ప్రజలను యోగా యాప్ లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, యాప్ లో నమోదైనవారికి శిక్షకుల ద్వారా యోగా సాధనలో శిక్షణ అందించాలన్నారు. ర్యాలీ లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, యోగా సాధనతో కలిగే శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలు తెలియజేసి, ప్రతీ ఒక్కరూ యోగ శిక్షణ తీసుకుని, ఇంటివద్ద సాధన చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా, ర్యాలీ లను ఉదయం 7 గంటలకు నిర్వహించాలని, ర్యాలీ లో పాల్గొనే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, వంటివి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రతిభ అవార్డులు సొంతం చేసుకున్న విద్యా రోహిణి విద్యార్థులు.




ప్రజాభూమి బుట్టాయగూడెం.

పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిభ అవార్డులను స్థానిక విద్యా రోహిణి హైస్కూల్ కి చెందిన పదవ తరగతి విద్యార్థులు సొంతం చేసుకున్నారు. విద్యారోహిణి హైస్కూల్ కరస్పాండెంట్ కొండేపాటి రామకృష్ణ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పరీక్షలతో ప్రతిభ చూపిన విద్యార్థులకు 'ప్రతిభ' అవార్డులను ప్రకటించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ప్రతిభ ఆవార్డులకు బుట్టాయిగూడెం విద్యా రోహిణి హైస్కూల్ కు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ అవార్డుకు ఎంపికైన కూచిపూడి అంజిబాబు (584/600), కనితి హర్షవర్ధన్ (583/600), సోనిత్ శ్రీ వాత్సవ(579/600), సోము పార్థు(570/600) లను పాఠశాల కరస్పాండెంట్ కొండేపాటి రామకృష్ణ, ఉపాధ్యాయులు , సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు ఈనెల 9న ఏలూరు సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అవార్డులు అందజేస్తారని చెప్పారు. ప్రతిభ అవార్డుకు ఎంపికైన ప్రతి విద్యార్థికి రూ.20,000/-లు. చెక్కును అందచేస్తారని తెలిపారు.

## వరస నష్టాలు పాలవుతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి సిపిఎం

ప్రజాభూమి, వేలేరుపాడు



గోదావరి వరదల కారణంగా ఆలస్యంగా పంటలు వేసి వరుస నష్టాలు పాలు ఔతున్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రవి కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో రవి మాట్లాడుతూ గోదావరి వరదల కారణంగా నష్టపోతున్న రైతులు కు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సబ్సిడీలు అందకపోవటం విచారకరంగా పేర్కొన్నారు ప్రభుత్వం ద్వారా ప్రతి సబ్సిడీ ఈ ప్రాంత రైతాంగానికి అందేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా ప్రతి ఏటా ముంపునకు గురయ్యే గ్రామాలను పరిహారాలు పూర్తిగా అందించి పునరావాసాలకు తరలించాలని ఆయన కోరారు లెక్కలు పక్కనపెట్టి మండలాన్ని యూనిట్గా పేర్కొని సురక్షిత ప్రాంతాలకు తరలించటం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రవి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ధర్మల రమేష్, నాయకులు మడివి దుర్గారావు, తెల్లం నాగమణి, మడకం ఏసుబాబు, గుమ్మల వెంకట నరసయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులంతా ఉన్నారు.

## అగ్నిప్రమాదం రెండు తాటాకు ఇల్లు దగ్ధం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండలంలో శుక్రవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు తాటాకు ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని సీతంపేట గ్రామంలోనీ వారంతా ఉపాధి హామీ పనులకు వెళ్లిన సమయంలో ముత్యాల రమేష్, ముత్యాల సుందర రాములకు చెందిన రెండు తాటాకు ఇల్లు లకు విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల నిప్పు అంటుకొని పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈఘటనలో బాధితులకు చెందిన రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఆర్ అండ్ ఆర్ కు సంబంధించిన ఇంటి పట్టాలు, డబుల్ కాట్ మంచాలు, బీరువాలు సర్వం అగ్నికి ఆహుతి అయి బాధితులు కట్టు బట్టలతో రోడ్డున పడ్డారు. అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది, స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్, పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అగ్నిమాపక శకటం మండుతున్న నిప్పు కణికలు మిగతా ఇళ్లకు వ్యాపించకుండా అదుపుచేశారు. జరిగిన ఈ అగ్ని ప్రమాదం వల్ల బాధితులకు దాదాపు ఐదు లక్షల రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లిందని రెవెన్యూ సిబ్బంది అంచనా వేశారు. తక్షణ సాయం కింద వి ఆర్ ఓ రమాదేవి 20కేజీల బియ్యంను బాధితులకు అందించారు.



## ఆప్కాబ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గన్ని వీరాంజనేయులుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



ఆప్కాబ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ కార్యాలయంలో శుక్రవారం ఆప్కాబ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన గన్ని వీరాంజనేయులుకు ఎంపీ స్వయంగా ఫోన్ చేసి అభినందించారు. దిల్లీలో పామాయిల్ రైతులకు సంబంధించి అత్యవసర సమా వేశం ఉండటం వల్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరు కాలేకపోయినట్లు ఎంపీ మహేష్ కుమార్. గన్ని వీరాంజనేయులుకు తెలిపారు.ఆప్కాబ్ చైర్మన్ పదవి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అధిష్టానం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పదవికి వన్నె తీసుకురావాలని ఎంపీ తెలిపారు. ఏలూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విషయంలో కీలక పాత్ర పోషించిన గన్ని వీరాంజనేయులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే సీటు త్యాగం చేసిన గన్ని వీరాంజనేయులకు సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## సుదూర ప్రాంతం నుంచి వచ్చిన దివ్యాంగులకు అండగా నిలిచిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



దేశ రాజధాని ఢిల్లీలో ఉన్నా.. గల్లీలో ఉన్నా తన సాయం కోరి వచ్చే వారికి ఎల్లప్పుడు అండగా ఉంటారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మరోసారి నిరూపించారు. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కుక్కునూరు మండలానికి చెందిన 30 మంది దివ్యాంగులు వైకల్యం నిర్ధారణ పరీక్షల నిమిత్తం ఆన్లైన్ సదరంలో స్లాట్ బుక్ చేసుకోగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి స్లిప్పులు జారీ అయ్యాయి. అయితే ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వైకల్యం పరీక్షలకు జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. జిల్లా కేంద్రమైన ఏలూరుకు సుమారు 150 కిలోమీటర్ల దూరభారం నుంచి వచ్చిన దివ్యాంగులు దిక్కుతోచని స్థితిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయాన్ని సంప్రదించారు. తక్షణం స్పందించిన ఎంపీ కార్యాలయం ప్రతినిధులు సదరం శిబిరానికి వెళ్లి దివ్యాంగులకు తక్షణం పరీక్షలు నిర్వహించేలా అధికారులతో మాట్లాడి మండు వేసవిలో దివ్యాంగులు జంగారెడ్డిగూడెం వెళ్లకుండా ఏలూరులోని వైకల్యం నిర్ధారణ పరీక్షలు చేయించారు. వైకల్యం నిర్ధారణ పరీక్షల అనంతరం తమ స్వగ్రామాలకు దివ్యాంగులు తిరుగు ప్రయాణం కాగా భోజనం సమయం కావడంతో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అదేశాలతో కార్యాలయం ప్రతినిధులు భోజనం వసతి కల్పించారు. మండుటెండ లో వచ్చిన దివ్యాంగులు భోజనం చేసిన అనంతరం ఎంపీ కార్యాలయంలో కొద్దిసేపు సేదతీరి తిరిగి పయనమయ్యారు. తాము ఫోన్ చేసి సంప్రదించగానే తక్షణం స్పందించి తమకు సేవలందించిన ఎంపీ కార్యాలయం ప్రతినిధులకు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు. మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన తమను అక్కున చేర్చుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు దివ్యాంగులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి హై సక్షన్ మిషన్ అందించిన వ్యాపారి గోపాలకృష్ణ

### ఇది ఎంతో ఉపయోగకరం డాక్టర్ అగతా !

ప్రజాభూమి ,వేలేరుపాడు



వేలేరుపాడు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి ఎంతో అవసరమగు 20 వేల విలువ గల హై వ్యాక్యూమ్ సక్షన్ మిషన్ ను స్థానిక వ్యాపారి కర్పూరపు గోపాలకృష్ణ శుక్రవారం అందించారు. నిరుపేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఈ సక్షన్ మిషను ఆసుపత్రికి ఉచితంగా అందించిన కర్పూరపు గోపాలకృష్ణ వారి కుమారుడు శ్రీకాంత్ గుప్తా "నాని"లను వైద్యాధికారిని డాక్టర్ కే అగతా ప్రశంసించారు. ఈ పరికరం స్టమక్ పాయిజన్ అయిన పేషెంట్లను ప్రాణాపాయం నుంచి కాపాడగలుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఇకపై ఆ విధమైన పేషెంట్లను స్థానిక ప్రభుత్వా ఆరోగ్య కేంద్రంలో ప్రాణాపాయం నుంచి రక్షించగలమన్న సంతృప్తిని డాక్టర్ అగతా వ్యక్తం చేశారు. ఈ విధంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు ఉపయోగపడే పరికరాన్ని అందించిన వ్యాపారి గోపాలకృష్ణను మండలంలోని పలువురు ప్రశంసించడంతోపాటు అభినందించారు.

## రహదారి ప్రమాదాలు నివారించేందుకు సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయండి..

### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రహదారి ప్రమాదాలు నివారించేందుకు సంబంధించి సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వాటిని ఆచరణలో పెట్టడానికి తగిన ప్రతిపాదనలతో రావాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి అధ్వర్యంలో రహదారి భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి నరసింహా కిషోర్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని, వాటిని నివారించే క్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న భద్రత పరమైన అంశాలపై మరింతగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు తగిన కారణాలు పూర్తి స్థాయిలో విశ్లేషణ చెయ్యాల్సి అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో అటువంటి ప్రమాదాలు నివారించేందుకు సంబంధించి సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయాలని స్పష్టం చేశారు. రహదారుల నిర్మాణం, మరమ్మత్తులు చేపట్టే సందర్భంలో స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ కు అనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పనులు జరిగే ప్రాంతానికి 500 మీటర్ల దూరం నుంచి సూచిక లు , తగిన డైవర్షన్ పెట్టడం, వేగ నియంత్రణ కోసం బోర్డులు ప్రదర్శన చెయ్యాలి ఉందన్నారు. జాతీయ రహదారి పై ఎక్కువ ప్రమాదాలు జరగకుండా తగిన లైటింగ్ వ్యవస్థ, బ్లింకర్స్ ఏర్పాటు చేసి చోదకులను అప్రమత్తం చెయ్యడం ముఖ్యం అన్నారు. సైన్ బోర్డులతో పాటు డైవర్షన్ పెట్టడం వలన వేగ నియంత్రణ ప్రమాద నివారణ సాధ్యం అవుతుందని తెలిపారు.ఎస్పీ డి నరసింహా కిషోర్ మాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లా పరిధిలో నల్లజర్ల పరిధిలో అత్యంత ప్రమాద ఘటన చోటు చేసుకునే ప్రదేశంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధిలో జరిగిన ప్రతి ఒక్క ప్రమాద ఘటన పై శాఖల వారి విశ్లేషణ చెయ్యాల్సి ఉంటుందన్నారు. అప్పుడే భవిష్యత్తులో అటువంటి ప్రమాదాలు నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవడం సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్ బి వి రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, పోలీసు, ఎన్ హెచ్, వైద్య ఆరోగ్య, ఇతర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితిలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీకి రక్తదానం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.



ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీ స్త్రీ కి రక్తహీనంతో అస్వస్థతకు గురికావడం జరిగింది. ఈ దశలో అత్యవసరంగా ఆమెకి రక్తం ఎక్కించ వలసి అవసరం వచ్చింది.ఈ విషయం తెలుసుకున్న వివేకానంద సేవ సమితి ట్రస్ట్ అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు,సభ్యులు పెండ్యాల రాజు,కలగంట్ల రాజేష్,పళ్ళ రాజేశ్వరరావు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేసి గర్భిణీ ని కాపాడారు.వీరిని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కో చైర్మన్లు వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు సభ్యులు బుగత శ్రీను,పేకేటి బాబి,పిచ్చేటి కృష్ణ, ఎండి అధికారి వైద్యులు అభినందించారు.

## ప్రమాదంలో కాలు విరిగి చికిత్స పొందుతున్న విలేకరిని పరామర్శించిన నాయకులు

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం విశాలాంధ్ర విలేకరి వాకపల్లి వెంకన్న ను కూనవరంలో ఆయన స్వగృహం వద్ద పలువురు నాయకులు శుక్రవారం పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. గతనెలలోనిచ్చెన ఎక్కి విధ్యుత్ బల్బు అమర్చుతు పైనుండి పడి కాలు విరిగి తీవ్ర గాయం అయ్యి చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన తొందరగా కోలు కోవాలని ఆకాంక్షిస్తు నాయ కులు ఓదార్పు నిచ్చి ధైర్యాన్ని నింపారు.అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ కో-ఆర్డినేటర్ డా:పినిపే శ్రీకాంత్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోటూరి సత్యంకాపు కూనవరం సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ పాస్టర్ పందు దేవిడ్ రాజు అమలాపురం రెడ్డిపల్లి సర్పంచ్లు కరాటం ప్రవీణ్ పి. రవి పి అభిషేక్ సీనియర్ పాత్రికేయులు కొండేపూడి సత్య నారాయణ మట్టపర్తి రవి బి జె రెడ్డి బాబు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## సహస్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో పోటీపడాలి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఈరోజు పెందుర్తిలో సహస్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కార్యక్రమంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు . కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి, హాస్పిటల్ లో పలు విభాగాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మెరుగైన వైద్యసేవలు అందించి, మరింత అభివృద్ధి సాధించి, మరిన్ని బ్రాంచ్లు ఏర్పాట్లు చేసే విధంగా ప్రజలకు చెరువుగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, హాస్పిటల్ నిర్వాహకులు పాల్గొన్నారు..

## కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు

ప్రజా భూమి జగ్గంపేట



రామవరం పంచాయతీ కార్యాలయం నందు కిషోరి బాలికలకు 11 సం. 18సం. వయస్సు కలిగిన బాలికలకు కిషోరివికాసం కార్యక్రమం సీడీపీఓ పూర్ణిమ అధ్యక్షతన ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయకుమారి ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల శారీరక ఆటలు కేవలం సరదా కోసం కాదు అవి శారీరక ఆరోగ్యం కి ఉపయోగం. ఎముకలు బలం గా మరియు మజిల్ పెరుగుతాయి. మధు మెహం, ఉబకాయం, హార్ట్ ఎటాక్ వంటి వ్యాధుల నివారణ కు వ్యాయామం కీలకం. పిల్లలు కు ఒత్తిడి తగ్గి చదువు పై ద్రుష్టి నిలుపుతారు, శారీరక శ్రమ వలన మెదడుకు ఆక్సిజన్ అందుతుంది, రక్త ప్రవాహం పెరుగు తుందని, క్రీడలు ద్వారా టీం వర్క్, షేరింగ్,నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ మరియు పెద్దల పట్ల గౌరవం పెరుగతాయిని ప్రతీ రోజూ వ్యాయామం మరియు, యోగ చేయుటకు కొంత సమయం కేటాయించాలని అన్నారు, బాల్య వివాహాలు వలన జరిగే అనర్ధలగురించి తెలియజేసారు 1098 కి కాల్ చేయాలనీ బాల్య వివాహ రహిత గ్రామం గా రామవరం గ్రామమని తయారు చేయాలనీ. తల్లి దండ్రులు కష్ట పడి చదిస్తున్నారు కనుక మీరు మీకో లక్ష్యం ఏర్పాటు చేసుకుని మీ చదువపై ద్రుష్టి పెట్టి మంచి మార్గం వైపు పయనం సాగాలని అన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు సూపరవైజర్ సునీత, మహిళా పోలీస్, అంగన్వాడీ టీచర్ లు, కిషోరి బాలికలు పాల్గొన్నారు

## ఆపరేషన్ సింధూర్లో పాల్గొన్న బిఎస్ఎఫ్ జవాన్ కు జగ్గంపేటలో సత్కారం

ప్రజాభూమి జగ్గంపేట



జమ్మూ కాశ్మీర్.. పెహల్గామాలో మన ఇండియన్స్ మీద పాకిస్తానీలు చేసినటువంటి ఘాతుకానికి, ప్రతికారంగా. మన ఇండియా, పాకిస్తాన్ పై జరిపిన సింధూర్ ఆపరేషన్ లో, మన జగ్గంపేట కు చెందిన. బిఎస్ఎఫ్ జవాన్. ఎండీ గౌస్ మొహిద్దిన్ సాహెబ్ సింధూర ఆపరేషన్ లో పాల్గొనడం జరిగింది. దానికి గాను ఈరోజు జగ్గంపేట సున్ని జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో. ఘనంగా సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు. ఎస్. ఏ గఫూర్. జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్..ఎస్ఐ.టీ.రఘునందన్ రావు, మసీదు కమిటీ ప్రెసిడెంట్.ఆరిఫ్, డాక్టర్ బాషా, కాజా,కమిటీ సభ్యులు,చోట కాజా, రెహమాన్,కాజు,ఇబ్రహీం,షేక్ సలీం,వల్లి బాబు తదితరులు ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

## బార్లపూడి క్రాంతి పై మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి ఫైర్

### పవన్ కళ్యాణ్ అపాయింట్మెంట్ కోసం ఇంత దిగజారి పోవాలా?

### నీ ఆడపడుచు ఆస్తికోసం మీ నాన్న వాచ్ మెన్ ఉద్యోగం చేయాలా..?

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు.



నీ రాజకీయం కోసం మా నాయకుడు గిరిబాబు పై నిందలు వేస్తే ఊరుకోం తన తండ్రి ఆరోగ్యం కోసం మా నాయకుడు గిరిబాబు పడుతున్న కష్టాలు రాష్ట్ర ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు తెలుసు....ఎన్నికలప్పుడు నీ తండ్రి మీద ఆరోపణలు చేసి పరువు తీసినప్పుడు నీ కపట ప్రేమ ఏమైంది....? మా నాయకుడు ముద్రగడ ఆరోగ్యం నిలకడగానే ఉందినీ పదవులు కోసం నీ తండ్రి మీద, నీ తమ్ముడు పై ఆరోపణలు సరికాదు.నీ తండ్రి ముద్రగడ పద్మనాభం తన కూతురికి ఇంక సంబంధాలు లేవని, ఎన్నికల సమయంలో నాకు ఏమి జరిగినా నన్ను చూడటానికి కూడా రావద్దని మీడియా ముఖంగా చెప్పింది నీకు గుర్తు లేదా...? మా నాయకుడు గిరిబాబు పై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేస్తే త్వరలోనే మరిన్ని ఆధారాలతో నీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. మా నాయకుడు ముద్రగడ పద్మనాభం పై ఉన్న కక్ష సాధింపు చర్యతోనే పవన్ కళ్యాణ్ తన నాయకురాలు క్రాంతి తో వ్యాఖ్యలు చేయిస్తున్నారా అనుమానం ప్రజల్లో ఉంది.ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్న క్రాంతి పై పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలి.మా నాయకుడు ముద్రగడ ఆరోగ్యం పై నీ సలహాలు మాకు అవసరం లేదు ముందు మీ మామయ్య ఆరోగ్యం, నీ భర్త ఆరోగ్యం కోసం ట్రీట్ మెంట్ చేయించాలి.

## ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి చొరవతో ఎమ్మెల్యే వరిపుల సత్యప్రభ ఆదేశాల మేరకు

## తూర్పు లక్ష్మీపురానికి ఆర్టీసీ బస్సు ఏర్పాటు

## డిపో మేనేజర్ ని సత్కరించిన గొల్లపల్లి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఎంతో కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామానికి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరపుర సత్య ప్రభ ఆదేశాల మేరకు శుక్రవారం ఆ గ్రామానికి ఏలేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు చేరుకుంది. ఈ సందర్భంగా తూర్పు లక్ష్మీపురం గ్రామస్తులు ప్రయాణికులు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా కి కృతజ్ఞతలు తెలిపారు. ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి అలియాస్ బుజ్జి గ్రామస్తుల సమస్యను ఎమ్మెల్యే సత్య ప్రభ దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆమె చొరవ తీసుకొని ఆ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించారని ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) శుక్రవారం వెల్లడించారు. దీనితో ఏలేశ్వరం ఆర్టిసి డిపో మేనేజర్ సత్యనారాయణ ను ఏలేశ్వరం ఎంపీపీ స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద పిలిచి ఘనంగా ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె వి సూర్యనారాయణ వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు, సాదే లోవరాజు, తూర్పు లక్ష్మీపురం సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం శాఖ గ్రంథాలయంలో

## ఆహ్లాదకరంగా వేసవి విజ్ఞాన తరగతులు ముగింపు

### తృతీయ శ్రేణి గ్రంథ పాలకుడు కవికొండల సత్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర గ్రంధాలయ శాఖ సంచాలకులు ఎ.కృష్ణ మోహన్ ఆదేశముల తో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో శాఖా గ్రంథాలయం ఏలేశ్వరం నందు శుక్రవారం తో 40వ రోజు వేసవి విజ్ఞాన తరగతులకు ముగిసాయని ఏలేశ్వరం తృతీయ శ్రేణి గ్రంథ పాలకుడు కవికొండల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్స్ పాల్ కర్రోతు. బాబ్జి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయం పట్ల పుస్తక పఠనం అవగాహన మక్కువ పెంచు కోవాలని పిలుపునిచ్చారు . నా బాల్యం అంతా గ్రంథాలయం లో గడిపానని ఆయన తెలిపారు. పాఠ శాల లో మనం చదివే విద్య వేరు మన జీతానికి గమ్యాన్ని నిర్దేశించే గ్రంథాలయాలు వీరన్నారు. అధ్యాపకులు వాగు మాధవ్ మాట్లాడుతూ పుస్తక పఠనం మించిన జ్ఞానం లేదు అన్నారు. విశ్రాంతి అధ్యాపకులు సి.హెచ్. సత్య గాంధీ పాల్గొన్నారు. మామిడి రాము పాల్గొన్నారు.ఈ తరగతుల ద్వారా తమ జ్ఞానాన్ని నిరంతరం పెంచు కోవాలి 80 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెడల్స్ స్వీట్స్ ,పంచడమైనది మరియుపాఠకులు పాల్గొన్నారు గ్రధపాలకుడు కవికొండల సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.





## జిల్లా పాలన పరిరక్షణ విభాగంలో కిషోరి వికాస సమ్మర్ క్యాంపెనింగ్ లోవేసవి శిబిరాలు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురంమహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని కుమారి కె విజయకుమారి ఆదేశాల మేరకు పిఠాపురం ప్రాజెక్టు సిడిపిఓ శ్రీమతి సిహెచ్ ఎస్ కె దుర్గా దేవి ఆధ్వర్యంలో జిల్లా బాలాల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి పిఠాపురం నియోజకవర్గం యూ కొత్తపల్లి మండలంలోని ఇసుకపల్లి మరియు నాగులపల్లి గ్రామలలో కిషోరీ వికాసము సమ్మర్ క్యాంపెయిన్ 11వ షెడ్యూల్ శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. కౌన్సిలర్ దుర్గారాణి మాట్లాడుతూ ఈరోజు షెడ్యుల్ ప్రకారం కౌమార బాలికల శారీరక వ్యాయామం, క్రీడలు మరియు ఆటల ప్రాముఖ్యత తెలిపారు.శారీరక వ్యాయామం అంటే ఏమిటి?శారీరక శ్రమ యొక్క ప్రాముఖ్యత.జీవితంలో క్రీడలు మరియు ఆటల పాత్ర..సవాళ్లు మరియు అపోహలు.రోజువారి శారీరక శ్రమ కోసం చిట్కాలు..కొరకు మాట్లా డుతూ...వ్యాయామం శరీరానికి మాత్రమే కాదు మనసుకు కూడా అవసరం.క్రీడలు ఆత్మవిశ్వాసం, నాయకత్వం మరియు స్నేహాలను పెంపొందించడంలో సహాయపడతాయి..అబ్బాయి లేదా అమ్మాయి అనే తేడ లేకుండా ప్రతి బిడ్డకు ఆడుకునే హక్కు ఉంది.రోజుకి కనీసం 30 నిమిషాలు శారీరక శ్రమ మీ జీవితాన్ని మార్చగలదు..అని తెలుపుతూ బాలబాలికలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి కిషోరీ వికాసం కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని ,కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలాగ డెవలప్ చేయాలి అనే అంశాల పైన అలాగే బాలల హక్కులు చట్టాలు కౌమర బాలబాలికల సమస్యలు ,ఆరోగ్యవంతమైన నేను ,నా పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ, పిల్లల సంరక్షణలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ,బాల్యవివాహ నిర్మూలన చట్టాల గురించి అలాగే కౌమారంలో వచ్చే మార్పులు మరియు సమస్యల గురించి 18 సంవత్సరములునిండకుండ వివాహం చేస్తే సంభవించే అనర్థాలు గురించి అంతేకాకుండా పిల్లల్లో ఉన్న స్కిల్స్ కూడా డెవలప్ చేయడం వాళ్ళని ఎడ్యుకేట్ చేయడం అనే అంశాల మీద పిల్లలకు ఈ తరగతులలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఇసుకపల్లి వివో యానిమేటర్ పార్వతీ అంగన్వాడీ కార్యకర్తలు రామామణి, అనంతలక్ష్మి, చిట్టి పాప ,తలుపులమ్మ నాగులపల్లి అంగన్వాడీ కార్యకర్తలు డి.పద్మావతి, రాజేశ్వరి, సుబ్బలక్ష్మి, ఐ.సుబ్బలక్ష్మి, విజేత, బి వి టి సుబ్బలక్ష్మి , ప్రభావతి, చింతామణి .కిషోరి బాలికలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం వహించడం జరిగింది.

## గ్రంధాలయంలో ఘనంగా ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణ గ్రంధాలయాలు విజ్ఞానానికి సోపానాలని అందువల్ల ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాలంకి నాగరాజు తెలిపారు.శాఖ గ్రంథాలయం పిఠాపురం నందు ఏప్రిల్ 28వ తేదీ నుండి జూన్ 6 తేదీ వరకు నిర్వహించిన వేసవి విజ్ఞాన తరగతుల ముగింపు సభకు ముఖ్య అతిథిగా తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ 40 రోజులపాటు శాఖా గ్రంథాలయంలో యోగా, స్పోకెన్ ఇంగ్లీష్ ,కాలిగ్రఫ్ పేపర్ క్రాఫ్ట్ ,తదితర అంశాల్లో పాఠశాల విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పించడం జరిగింది.ఈ వేసవి విజ్ఞాన తరగతుల్లో విశేష ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా, ప్రశంసా పత్రాలు, బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూర్తి ,సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం కార్యదర్శి కొండేపూడి శంకర్రావు,కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయం విశ్రాంత ఉప గ్రంథాలయాధికారి సలాది సాయి సత్య నారాయణ,గ్రంథాలయ పూర్వ విద్యార్థి,పోలీస్ కానిస్టేబుల్ కరుణ్ కుమార్ తదితరులు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు తోబాటుగా ఈ వేసవి శిక్షణా తరగతులలో రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన దాకే ఆనందకుమార్,బి. రామకృష్ణ ,పైండాశ్రీనివాసరావు, శ్రీమతి కరణం శ్రీదేవి, వెంకట్ తదితరులను వీరి మీదుగా సత్కరించడం జరిగింది.చివరిగా పిఠాపురం శాఖగ్రంధాలయ అధికారి ఆర్.వెంకటరాము,వందన సమర్పణచేసిసభనుముగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం అంటే అధికారులకు చులకనగా ఉందా

**బాధ్యత గల అధికారులు మండలంలో ప్రజాప్రతినిధులందరూ హాజరయ్యే సమావేశానికి ఎందుకు తప్పించుకుంటున్నారు**

**మండల ప్రజా పరిషత్ సమావేశానికి అధికారులు గైర్హాజర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి ( బుజ్జి )**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి పలు శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు గైర్హాజరు కావడం పై ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహ మూర్తి ( బుజ్జి ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గొల్లపల్లి నరసింహమూర్తి అధ్యక్షతన శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు హాజరు కాలేదు. ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి, ఏలేశ్వరం ఆర్ అండ్ బి శాఖాధికారి, ఏలేరు ప్రాజెక్టు అధికారులు, ఏలేశ్వరం అటవీ శాఖాధికారులు, ప్రత్తిపాడు ఎక్సైజ్ శాఖాధికారి, మెడికల్ అధికారి, కార్మిక శాఖ అధికారులు గత కొన్ని సమావేశాలుగా దుమ్మా కొడుతున్నారు. అధికారులు లేకుండా ఆ శాఖల సమస్యలపై ఎలా చర్చించాలని ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి ప్రశ్నించారు. వచ్చే సమావేశానికి రాని అధికారుల పై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలు మండలంలో పని చేసిన ప్రతి ఉద్యోగికి మరో ప్రాంతానికి స్వచ్ఛందంగా బదిలీ కావడానికి జూన్ మూడో తేదీని ఆఖరిగా పని దినముగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో మండలంలో ఉన్న పలు శాఖల అధికారులు తాము పనిచేసిన ప్రాంతం లో ఐదు సంవత్సరాలు సర్వీసు పూర్తయిన వెంటనే ప్రభుత్వ ఆదేశాల మేరకు బదిలీలపై వెళ్లేందుకు ఆన్లైన్లో అప్లై చేయమని ప్రభుత్వం సూచించిన మీదట ఆయా శాఖాధికారులు మూడో తేదీ అర్ధరాత్రి అయిన సర్వర్లు పనిచేయకపోవడంతో మరో ఆప్షన్ కోసం తెల్లవారులు తండాలపడినట్లుగా ప్రభుత్వ ఉద్యోగులు వెల్లడిస్తున్నారు. ఆ విధంగా కొందరైతే మరికొందరు గొల్లపల్లి పదవి చేపట్టిన నుంచి ప్రభుత్వ అధికారులకు ఎంపీపీ గొల్లపల్లి కి సమన్వయం లేకపోవడం ఒక ఎత్తైతే, మరో విధంగా ఆలోచన చేస్తే అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం లో ఆయన ఎంపీపీగా పార్టీలో చేరి పదవి బాధ్యతలు చేపట్టారు. అయితే ఆయన ఆశయాల మేరకు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేసేందుకు ఎంతో ఆశయంతో ఆశతో ముందుకొచ్చిన యువకుడిన్ని అప్పటి ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ తో పాటు స్థానిక నాయకులు గొల్లపల్లి ఆశయానికి నీళ్లు వదిలారు. దీంతో మండలంలో తన హయాంలో ఎంతో కొంత అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి ప్రజల మన్నన పొందాలని గొల్లపల్లి కృషి చేసేందుకు ప్రయత్నించుగా ఆయన్ని అనేక విధాలుగా అప్పటి ఇప్పటి వైసీపీ నాయకులు బాయ్ కట్స్ చేయడం ఆయన పై అనేక విధాల ఆరోపణలు చేయడం ఆఖరికి పదవిని కూడా రాజీనామా చేసే పరిస్థితిని పొమ్మనకుండా పొగ పెట్టి నానా విధాలుగా మానసిక శోభకు గురైయ్యే పరిస్థితులు కూడా గొల్లపల్లి ఎదుర్కొన్నారు . అంతేకాక ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ఏర్పాటు చేసే మండల సమావేశానికి ప్రభుత్వ అధికారుల్లున్ని ఎవరిన్ని సమావేశానికి రానీయకుండా వైసీపీ శ్రేణులు అడ్డుపడుతూ ఉండేవారు. ప్రస్తుతం అప్పట్లో ఉన్న వైసిపి నాయకులే కొంతమంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొనగా అదే కోవలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి కూడా వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరి ప్రస్తుత ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా విజయానికి రేయింపవళ్ళ గొల్లపల్లి కష్టపడ్డారు. దీంతో వైసిపి ప్రభుత్వం లో విధులు నిర్వహించిన అధికారులే ప్రస్తుతం కూడా ఉండటం వల్ల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఇప్పుడు కూడా దుమ్మా కొట్టడం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.


ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్యలక్ష్మి, సాదే లోవరాజు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపీడీవో కేవీ సూర్యనారాయణ, వ్యవసాయ అధికారి బి. జ్యోతి, విద్యాశాఖ అధికారి బి.అబ్బాయి, కొద్దిమంది వివిధ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## నేరేళ్ళమ్మ జాతర సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించిన తిరుమాలి గ్రామస్తులు..

**ఎడ్ల పందాలను ప్రారంభించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం తిరుమల గ్రామంలో శుక్రవారం రాష్ట్రస్థాయి ఎడ్లబండ్ల పోటీలు హెూరాహెూరీగా సాగాయి. ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి 50 ఎడ్ల జతల వచ్చాయి. వీటకి సీనియర్సు , జూనియర్స్ విభాగాల్లో పరుగు పోటీలు నిర్వహిం చారు. శ్రీ నేరెళ్ళమ్మ వారి జాతర తీర్థ మహెూత్సవం సందర్భంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ రాజా ఈ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. సీనియర్ విభాగంలో ప్రథమస్థానం కోర వీర వెంకట సత్యవేణి. (12000 గుమ్మీ లేరు), ద్వితీయ స్థానంలో మద్ల నవనీత శ్రీ మణికంఠ (10000 కొవ్వాడ), తృతీయ స్థానంలో కొంచం మనోజ్ (8000 కాపవరం) జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం గద్దం అప్పారావు (10000 చేయివాడ), ద్వితీయ స్థానం బడా మాను శ్రీను (8000ధూళ్ళ), తృతీయ స్థానం బండారు శ్రీను (6000కొప్పవరం) ఎడ్లు నిలిచాయి. ఈ కార్యక్రమాని లో జనసేన పార్టీ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి), మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెద్దబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సూతి బోరయ్య, కోరుకొండ నూకరాజు,సూతి ప్రభాకర్ (బాబులు), ఎంపీటీసీ పసల సూరిబాబు, చందువోలు సాయి రాజ్ ,కోరుకొండ శ్రీరామకృష్ణ, తోట నాగేంద్ర,గోపి సాయి పాల్గొన్నారు.

## చెత్త కుప్పలతో స్వాగతం వద్దు-పూల మొక్కలతో స్వాగతం ముద్దు

### పాటంశెట్టి సూర్యచంద్ర సామాజిక ఉద్యమకారుడు

ప్రజా భూమి కిర్లంపూడి



మన గ్రామ ముఖ ద్వారం వద్ద వచ్చే వారికి, వెళ్లే వారికి చెత్తకుప్పలతో స్వాగతం పలికే సంస్కృతి విడనాడదామని గ్రామ ముఖద్వారం వద్ద పూల మొక్కలతో స్వాగతం పలుకుదామని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రజలను కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా చెత్త రహిత గ్రామాలు చేయుట ద్వారా స్వచ్ఛ గ్రామాలు సాధన కోసం అందరూ ఆరోగ్యంగా ఉండడం కోసం పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతగా రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భావించాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. చెత్త సేకరణకు ప్రతి వీధిలోకి వచ్చే పంచాయతీ వాహనములలోకి తడి చెత్త, పొడి చెత్తలను ప్రజలు తమ ఇంటి వద్దనే వేరుచేసి ఇచ్చే విధంగా సహకరించాలని ప్రజలను కోరారు. చెత్తను ప్రతిరోజు కాల్చడం వల్ల దానిలో ఉన్న ప్లాస్టిక్ వస్తువుల నుండి వచ్చే విషవాయువుల వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు చాలా ఎక్కువ ఉన్నాయని సూర్యచంద్ర ప్రజలకు తెలియజేశారు

## నిరు పేదల కడుపు నింపేందుకే అన్నా క్యాంటీన్లు పునరుద్ధరణ
### ఆర్ డిఓ కె మాధవి

ప్రజాభూమి అమలాపురం



నిరు పేదల కడుపు నింపేందుకే అన్న కాంటీన్లు రాష్ట్ర ప్రభు త్వం పునరుద్ధరించిందనిఆర్డీవో కె మాధవి అన్నారు . శుక్రవారం అమలాపురం, ముమ్మిడివరంలో ఉన్న అన్న క్యాంటీన్ల నిర్వహణ తీరును ఆమె మున్సిపల్ అధికారులతో కలిసి తనిఖీచేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లా డుతూ పేదల కళ్ళలో ఆనందం చూడాలని మెనూ ప్రకారం అన్నా క్యాంటీన్ల లో అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజన ఏర్పాట్లు నాణ్యతతో చేపట్టాలని సూచించారు కేంద్రాల నిర్వహణ తీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంద న్నారు. అన్నా కాంటీన్లను సమర్ధవంతంగా నిర్వహించేలా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆమె తెలిపారు . ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్నా క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ అందించాలని. స్వచ్ఛ మైన తాగునీరుసరఫరా చేయాలన్నారు. కేవలం రూ. 5కే కడుపునిండా భోజనం పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీఅన్నా క్యాంటీన్లను పునరుద్ధ రించిందని తెలిపారు. క్యాంటీన్ పరిసరాలు పూర్తి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా భోజనం చేసేందుకు వచ్చిన కూలీలు, ఆటో రిక్షా నడిపేవారు, వివిధ ప్రాంతాల నుండి వివిధ పనుల పై వచ్చిన వారితో భోజనం ఎలా ఉందని ప్రశ్నించగా, భోజనం బాగుందని, కేవలం 5 రూపాయలకే భోజనం పెట్టడం సంతోషంగా ఉందని, అన్నం, పప్పు, ఒక కూర, చట్నీ ఇస్తున్నారని వారు తెలిపారు అన్నిచోట్లా అన్నా క్యాంటీన్లో అవస రమైన మౌలిక వసతులు కల్పించినట్టు తెలిపారు. ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఇన్చార్జిలకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అమలాపురం టౌన్ ప్లానింగ్ అధికారిని రాణి ముమ్మిడి వరం నగర పంచాయతీ రెవెన్యూ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## ప్రశాంతవాతావరణంలో డిఎస్సీ పరీక్షలు:విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా

ప్రజాభూమి,అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శక్రవారం నుండి ప్రారంభమైన డీఎస్సీ పరీక్షలు ప్రశాంత వాతావ రణంలో నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యా శాఖ అధికారి షేక్ సలీం భాష ఒక ప్రకటనలో తెలిపారు భ ట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మొదటి సేషన్ డీఎస్సీ పరీక్షకు 18 మంది అభ్యర్థులు హాజరు కాలేదని అదేవిధంగా కాట్రేనికోన మండలం చెయ్యేరు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల నందు నిర్వహించిన మొదటి సెషన్ డీఎస్సీ పరీక్షకు సంబంధించి20 మంది విద్యార్థులు హాజ రు కాలేదని ఆయన తెలిపారు. డీఎస్సీ పరీక్షల మొదటి రోజు రెండు ఇంజనీరింగ్ కళాశాలలో కేవలం మొదటి సెషన్ పరీక్షలు మాత్రమే నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

## పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో యోగా

ప్రజాభూమి అమలాపురం



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం అమలాపురంలోని గడియార స్థంభం వద్ద శు క్రవారం ఉదయం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక శ్వాస నియంత్రణ (ప్రాణాయామ) పద్ధతులు, సులభమైన యోగా ఆసనాలను పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయారెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా వెంకట రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జె డి మాట్లాడుతూ..యోగా మన శరీరానికి ఆరోగ్యాన్ని, మనస్సుకు ప్రశాంతతను అందించే గొప్ప సంపదన్నారు. యోగా ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రతి వ్యక్తి కూడా రోజూ కనీసం 30 నిమిషాల పాటు యోగా చేసి జీవనశైలిలో భాగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యోగా సాధన వల్ల ఒత్తిడి తగ్గిపోతుందని, ఉద్యోగులు మెరుగైన పనితీరు చూపగలరని జే డి అన్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ రాణి సంయుక్త,మున్సిపల్ ఉద్యోగులు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది,బ్రహ్మకుమారీస్ తదితరులు పాల్గొన్నారు.

## అయినవిల్లి తహసిల్దార్ పై హత్యాయత్నం

ప్రజాభూమి,అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి తహసిల్దార్ సి నాగ లక్ష్మమ్మ పై శు క్రవారంఒక వ్యక్తి కత్తితో దాడి చేసి హత్యయత్నానికి పాల్పడ్డాడు. అయినవిల్లి మండలం జోగిరాజు పాలెం కు చెందిన మీసాల సత్యనారాయణ మధ్యాహ్నం అయినవిల్లి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి విధి నిర్వహణలో ఉన్న తాసిల్దార్ నాగ లక్ష్మమ్మ పై కత్తితో దాడి కీ పాల్పడ్డాడు. సిబ్బంది అతన్ని అదుపులోకి తీసుకుని పోలీసులకు సమాచారం అందించారు. నాగ లక్ష్మమ్మ స్వల్ప గాయాలతో బయటపడగా నిందితుడిని అయినవిల్లి ఎస్ఐ శ్రీహరికోటి శాస్త్రి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## తహసిల్దార్ నాగలక్ష్మమ్మను పరామర్శించిన జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్
### దాడి చేసిన నిందితుడిపై చట్టపరమైన చర్యలకు ఆదేశాలు

ప్రజాభూమి,అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అయినవిల్లి మండలం తహసిల్దార్ సీ హెచ్ నాగలక్ష్మమ్మ పై జరిగిన దాడి ఘటన పై జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అదే మండలం తొత్తరమూడి శివారు జోగిరాజుపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి మీసాల సత్యనారాయణ శుక్రవారం సాయంత్రం తహసిల్దార్ కార్యాలయంలోకి ప్రవేశించి, తహసిల్దార్ సిహెచ్. నాగలక్ష్మమ్మ పై కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో కలెక్టర్ తహసిల్దార్ కు ఫోన్ చేసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె ఎడమ చేతి పై చిన్న గాయం అయిందని తెలిపారు. ఆమె త్వరగా కోలుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విధి నిర్వహణలో నిమగ్నమైన అధికారిపై అలాంటి దాడి జరగడం బాధాకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని, నిందితుడిపై భారతీయ న్యాయ స్మృతి (భారత న్యాయ సాంహిత – బి ఎన్ ఎస్)లోని సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. అయినవిల్లి సబ్ ఇన్స్పెక్టర్ నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఆమెకు అన్ని విధాలుగా మద్దతు ఇస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## అగ్నిప్రమాద బాధిత రైతును పరామర్శించి,రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసిన డాక్టర్ చల్లా.

ప్రజా భూమి ఆలమూరు



ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో పశువులపాక, గడ్డివాము పూర్తిగా దగ్ధం కాగా నాలుగు గేదెలకు తీవ్ర గాయాలైన విషయం పాఠకులకు విదితమే. ఈ ప్రమాదంలో రైతుకు సుమారు లక్ష యాభై వేల రూపాయల వరకు నష్టం సంభవించినది. విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు తక్షణమే స్పందించి గురువారం పెనికేరు గ్రామం విచ్చేసి బాధిత రైతు గోపి శ్రీనివాస్ ను పరామర్శించి,ఘటన వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. ఈ మేరకు డాక్టర్ చల్లా బాధిత రైతుకు రూ. 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి ధైర్యం కోల్పోవద్దని,ప్రభుత్వం నుండి,పశువైద్యుల ద్వారా సహాయసహకారాలు అందించడానికి అందుబాటులో ఉంటానని రైతుకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు కొమ్ము నారాయుడు,కోనా శ్రీనివాసు(దత్తుడు),సలాది రాజు,జుత్తిగ వెంకట్రావు,గోపి గోవిందు,గోపి లక్ష్మణరావు,కర్రి బ్రహ్మాజీ,గన్ని ఏసు,జయపు సూరిబాబు,గన్ని శ్రీనివాసు,దాసరి సుబ్బారావు,తోట నర్సయ్య,తెలగరెడ్డి సతీష్,కోనా గోవిందు,కోలా ఏసు,తెలగరెడ్డి సత్యనారాయణ,గోపి చిన్న,కోలా బాబి,చాపల రాజు తదితరులు ఉన్నారు.

## యోగా గ్రాండ్ ఈవెంట్ విజయవంతం చేయాలి: అధికారులకు ఆర్డీవో అఖిల ఆదేశం.

ప్రజాభూమి,రామచంద్రపురం .





వికసిత్ భారత్ స్ఫూర్తితో వెల్ది హెల్దీ హ్యాపీ స్వర్ణాంధ్ర సహకా రానికి పునాది పడేలా యోగ ఆంధ్ర కార్యక్ర మాలను విజయ వంతంగా నిర్వహిం చాలని ఆర్డిఓ దేవరకొండ అఖిల అధికారులను ఆదేశించారు. శు క్రవారం మండల పరిధిలోని ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఈనెల తొమ్మిదో తేదీ సోమవారం నిర్వ హించనున్న యోగ గ్రాండ్ ఈవెంట్ కు సంబం ధించి ముందస్తు ఏర్పా ట్లను అధికారులతో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లను చేయాలన్నారు. విధులు బాధ్యతలు అప్పగించిన అధికారులు సంపూర్ణ మైన ఏర్పాట్లతో కార్యక్ర మాన్ని సఫలీకృతం చేయాలన్నారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగా గురువులు యోగాభ్యాసనాలు చేస్తార న్నారు. ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగాను ఆచరిస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని సూచించారు. రాష్ట్ర ప్రభు త్వం యోగా యొక్క ఔన్నత్యాన్ని ప్రజలకు చాటి చెబుతూ ఆచరణలోకి తీసుకొని వచ్చేందుకు యోగా మాసోత్సవాలను నిర్వ హిస్తోందన్నారు. ఆరోగ్యానికి యోగ దివ్య ఔషధమన్నారు. యోగ భారతీయ వారసత్వ సంపదని మెరుగైన జీవనానికి మానసిక శారీరక ప్రశాంత తకు ఉపకరి స్తుందన్నారు నేటి పోటీ ప్రపంచంలో యోగాను ప్రతి ఒక్కరు దిన చర్యలో భాగంగా ఆచరిస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆమె ఆకాంక్షించారు ప్రపంచానికి భారత్ అందించిన గొప్పవరం యోగా అని సమకాలీన జీవన ఆరోగ్య సమస్యల కు సమగ్ర పరిష్కార మార్గం చూపుతుంద న్నారు ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పును తీసుకొని వచ్చే యోగాను తప్పని సరిగా ఆచరిస్తూ మెరుగైన జీవనాన్ని గడ పాలన్నారు. ఈ కార్యక్ర మంలో భీమేశ్వర స్వామి ఆలయ దేవాదాయ ధర్మా దాయ శాఖ కార్య నిర్వహణ అధికారి భవాని, ఇన్చార్జి తాహ సిల్దార్ బి మృత్యుం జయరావు, ఉపవిద్యాశాఖ అధికారి వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఉపకార వేతన స్కాలర్ కు అండ్రంగి విద్యార్థులు ప్రతిభ

**ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్ కు ఎంపికైన కాజులూరు విద్యార్థినిలు.**
**ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకొన్న అండ్రంగి విద్యార్థినిలు.**

ప్రజాభూమి,కాజులూరు.





జాతీయ ఉపకార వేతన స్కాలర్ కు కాజులూరు మండల పరిధిలో సుమారు 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో మండలానికి చెందిన అండ్రంగి గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినిలు స్కాలర్ కు అర్హత సాధించడమే కాకుండా మండలంలో ప్రథమ, ద్వితీయ, స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరిలో కోన మనీశ్రీ 121, పంపిన కుసుమాంజలి ,111 మార్కులు సాధించి ఔరా అనిపించుకున్నారు. ఈ మేరకు శుక్రవారం అండ్రంగి పాఠశాల ఉపాధ్యాయులు ఈ విషయాన్ని దుర్గాప్రసాద్ తెలిపారు . తమ ఆండ్రంగి పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు ఈ పరీక్షలు వ్రాయగా ఇద్దరు విద్యార్థులు స్కాలర్ కు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఆవిద్యార్థుల విజయం పట్ల వారి తల్లిదండ్రులు ,పాఠశాల యజ మాన్యం, గ్రామ ప్రజలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరు కి చెందిన ఇద్దరు విద్యార్థినిలు సన్నపు లక్ష్మి , సీరం శ్రీ సిరి వెన్నెల నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలియ జేశారు. గత నవంబర్ నెలలో జరిగిన ఈ పరీక్షకు హాజరైన మావిద్యార్థులలో ఇద్దరు విద్యార్థినిలు ఈ స్కాలర్ షిప్ కు ఎంపిక కావడం జరిగిందని తెలియజేశారు వీరికి ఇంటర్ పూర్తయ్యే వరకూ ప్రతిసంవత్సరం 12000 రూపాయలు వారి అకౌంట్ లలో కేంద్రప్రభుత్వం ద్వారా జమ కాబడుతుందని అన్నారు. ఈ సంవత్సరం 8 వతరగతి లోకి ప్రవేశిస్తున్న విద్యార్థులు కూడా శ్రద్ధగా చదివి ఈ స్కాలర్షిప్ పరీక్షకు హాజరై ఎక్కువమంది స్కాలర్షిప్ పొందాలని ఆకాంక్షించారు. విజేతలను పూర్వపు ప్రధానోపాధ్యా యులు పంపన కృష్ణమూర్తి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, మండల విద్యాశాఖాధి కారులు డేవిడ్,జాన్, ఫస్ట్ అసిస్టెంట్ కెవివి సత్య నారాయణ సీనియర్ ఉపాధ్యాయులు చింతా నారాయణమూర్తి, సునీలా దేవి, స్టాఫ్ సెక్రటరీ కె. హరినాథ్, భాషా, రాజేశ్వరి, సుజాత,నాగేశ్వరి, విజయలక్ష్మి, జయలక్ష్మి, బుజ్జిబాబు, శివ ప్రసాద్, సుబ్రహ్మణ్యం ఈసంధర్భంగా అభినందించారు.

## 9న సిడాప్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.

**నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు లక్ష్యంగా.**
**నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం -మంత్రి సుభాష్**

ప్రజా భూమి,రామచంద్రపురం.



ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను సృష్టించే ఆశయంతో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టిసుభాష్ ఆధ్వర్యంలో ఈ నెల 9న ఉదయం 9:30 గంటలకు రామచంద్రపురంలోని బైపాస్ రోడ్ లోని విజయ్ ఫంక్షన్ హాల్ లో కోనసీమ స్టార్టప్ సమ్మిట్ – 2025 పేరిట పెద్ద ఎత్తున సీడాప్ (ఎస్ ఈ ఈ డి ఏ పి) ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ (ఎం ఎస్ ఎం ఈ), ఫుడ్ ప్రాసెసింగ్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పారిశ్రామిక వైభవమే లక్ష్యంగా, కీలక శాఖల భాగస్వామ్యంతో, నైపుణ్యాభివృద్ధికి శిక్షణా తరగతులు, నిపుణులచే సందేహాల నివృత్తి అనంతమైన అవకాశాల కల్పన ద్వారా నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పరిశ్రమల స్థాపించాలనుకునే యువతీ యువకులకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ, పెట్టుబడికి అవసరమైన బ్యాంకింగ్ వ్యవస్థను సమన్వయం చేస్తూ, ఆయా యూనిట్ల స్థాపనకు అవసరమయ్యే అన్ని రకాల అనుమతులు కల్పిస్తామన్నారు. పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులు లభ్యతను సులభతరం చేస్తూ ఉత్పత్తి చేసిన వాటికి మార్కెటింగ్ సౌకర్యాలు కూడా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు, ఎంపీ హరీష్, సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ శివ శంకర్, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు,అన్ని విభాగాల అధికారులు, బ్యాంకింగ్ అధికారులు, యువ పారిశ్రామికవేత్తలు పాల్గొంటారన్నారు. రాష్ట్రంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంపొందించేందుకు అంకుటితో దీక్షతో ప్రపంచవ్యాప్త పర్యటనలు చేస్తూ లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చేందుకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో 2047 నాటికి ఆంధ్ర ప్రదేశ్ ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత యువకులు సద్వినియోగం చేసుకొని కోనసీమ జిల్లాను కొలువుల సీమగా తీర్చి దిద్దే ఈ మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మంత్రి సుభాష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులు అందిస్తాం..

### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా లో 48 మంది ఇంటర్, 124 మంది పదవ తరగతి విద్యార్థులను తూర్పు గోదావరి జిల్లా పరిధిలో షైనింగ్ స్టార్స్ – ప్రతిభా అవార్డులు జూన్ 9 వ తేదీ న అందచేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ లో నాణ్యమైన, మెరుగైన విద్యా విధానం అమలు చేయడం, తద్వారా మెరుగైనా ఫలితాలు సాధించిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్ అవార్డ్ తో పాటు రూ. 20 వేలు నగదు పురస్కారం, ధ్రువపత్రం అందచేయ్యనున్నట్లు తెలిపారు. ప్రతి మండలం పరిధిలో ఆరుగురు విద్యార్థులకు ఓ సి నుంచి ఇద్దరు, బిసి నుంచి ఇద్దరు, ఎస్సీ ల నుంచి ఒకరు, ఎస్టీ ల నుంచి ఒకరు చొప్పున గుర్తించి అవార్డ్ కు ఎంపిక చేసినట్లు తెలిపారు. అదే విధంగా జిల్లా పరిధిలో ముగ్గురు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కూడా అవార్డ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు కు చెంది జిల్లా వ్యాప్తంగా 48 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు తెలియ చేశారు. తూర్పు గోదావరి జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం వేదికగా "ప్రతిభా అవార్డుల " షైనింగ్ స్టార్స్ అవార్డ్ ల ప్రధానోత్సవం వేడుకగా నిర్వహించుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు.

## కొవ్వూరు, చాగల్లు మండలాల్లో ఆర్డీవో విస్తృత పర్యటన

**వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ.**

ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు.




ప్రజలకు అందించే పౌర సేవలు విషయంలో జవాబు దారీతనం పై ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తోందని, అదే క్రమంలో స్థానిక అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు రెవిన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత తెలియ చేశారు. శుక్రవారం కొవ్వూరు, చాగల్లు మండలాల్లో ఆర్డీవో విస్తృత స్థాయిలో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భూములకు భద్రత, 65 ఏళ్లు నిండిన సీనియర్ సిటిజన్స్ కు ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగు తోందని పేర్కొన్నారు. పేదవాని ఆకలి తీర్చే ఉద్దేశ్యంతో ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ లని నిర్వహిస్తూన్నట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్ లలో అందచేసే ఆహార పదార్థాలు నాణ్యత , సమయపాలన, తదితర అంశాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు నమోదు అవుతున్నట్లు తెలిపారు. ఇదే విషయంపై అన్నా క్యాంటీన్ ద్వారా అందుతున్న ఆహార పదార్థాలు నాణ్యత ప్రమాణాలు గురించి ప్రజలతో మేమైకం అవ్వడం కోసం ఆకస్మిక తనిఖీ చేసి, ఐ వి ఆర్ ఎస్ పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించినట్లు రాణి సుస్మిత తెలిపారు. ఐవిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చెయ్యవచ్చు నని, ఇందు కోసం ఇదే క్యూ ఆర్ కోడ్ బహిరంగంగా ప్రదర్శించడం జరిగిందన్నారు. ఏమైనా లోపాలు గుర్తిస్తే ఆహార నాణ్యతపై క్యూ ఆర్ స్కానర్ ద్వారా ఫీడ్బ్యాక్తో తిరిగి ప్రభుత్వానికి వారి సమస్యలు నివేదించడానికి అందరికీ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆహార నాణ్యతను తనిఖీ చేసి, ఆహారంపై ప్రజల సమీక్షను సేకరించారు. చాగల్లు మండలం ఉనగట్ల గ్రామంలో రీసర్వే జీటీ పనులను, ఫేజ్ 2 రీసర్వే గ్రౌండ్ ట్రూథింగ్ మరియు వెక్టరైజేషన్ పురోగతిలో ఉందన్నారు. వచ్చే వారంలోగా మిగిలిన 50 శాతం పనులు పూర్తి చేయనున్నట్లు ఆర్డీవో రాణి సుస్మిత స్పష్టం చేశారు

చాగల్లు మండలం ఉనగట్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను ఇంటి వద్దనే మే 31 వ తేదీన అందచేసినట్లు తెలిపారు. అదే విధంగా రేషన్ కార్డు దారులైన 65o , 70o ఇద్దరు మహిళలు రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇకపై ప్రతినెల ఒకటవ తేదీన పెన్షన్ పంపిణీ, ప్రతి నెల ఒకటవ తేదీ నుంచి 5 వ తేదీ లోగా రేషన్ సరుకుల పంపిణీ ఇంటి వద్దనే చేయనున్నట్లు తెలిపారు. అనంతరం చాగల్లు మండలంలోని ఎంఎల్ఎస్ పాయింట్ను తనిఖీ చేసి, అక్కడ స్టాక్ లో ఉన్న బియ్యం చక్కెర మరియు పామాయిల్ నిల్వలు తనిఖీ చేశారు. ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేయడం పట్ల వృద్ధులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ టి. నాగేంద్ర కుమార్, తహసిల్దార్ డి దుర్గా ప్రసాద్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## పులివెందుల నియోజకవర్గంలో పిల్ల కాలువలను వెంటనే పూర్తి చేయాలి.

### కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ కోఆర్డినేటర్ ధ్రువ కుమార్ రెడ్డి.

ప్రజాభూమి, పులివెందుల



కృష్ణా జలాలతో పులివెందుల ప్రాంతం సస్యశ్యామ లం అవుతుందని దివంగత కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సంకల్పించి వేగంగా పనులు చేయించారన్నారు. ఈ పనులలో కొన్ని పిల్ల కాలువలు పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరగా కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ కోఆర్డినేటర్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం పులివెందుల ప్రాంతానికి నీటిని అందించే పైడి పాలెం, సిబిఆర్ లో నీరు పుష్కలంగా ఉన్నాయ న్నారు.పైడిపాలెం లో 5 టీఎంసీలు, సిబిఆర్ లో 7 టీఎంసీల నీరు సమృద్ధిగా ఉంది అన్నారు.ప్రధాన కాలువలు, వాగులు, వంకలు, చెరువులకు మాత్రమే కృష్ణా జలాలను అందిస్తున్నారన్నారు.పిల్ల కాలువలు పూర్తి చేయకపోవడంతో పొలాలకు నీరు అందక రైతులు వర్షం కోసం ఎదురుచూసే దుస్థితి నెలకొందన్నారు అన్నారు. పులివెందుల వాసి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతులను పట్టించుకోలేదు అన్నారు.ప్రస్తుత కూటమిప్రభుత్వమైన పిల్ల కాలువలను పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నూతన నటీనటీమణులకు ఆహ్వానం

ప్రజాభూమి పులివెందుల



శ్రీ నటరాజ లక్ష్మీ నరసింహ మూవీస్ వారు శ్రవణ్ కుమార్ దర్శకత్వంలో విద్యా దీపం సినిమా నిర్మిస్తున్నారు ఈ సినిమాలో ముత్తుమల లోకేష్ హీరో (సఖి హీరో),సావిత్రి కృష్ణ హీరోయిన్ (సినిమా పిచ్చోడు) పల్లవి హీరయిన్, రాఘవేంద్ర రెడ్డి రామ్ లక్ష్మణ్ రెడ్డి లు ప్రధాన పాత్రలో నటించ నున్నారు.మిగతా పాత్రల కోసం గవర్నమెంట్ ఉమెన్స్ జూనియర్ కాలేజ్ లో 8-6-2025 ఆదివారం ఆడిషన్స్ నిర్వహిస్తున్నామని నూతన నటులు నటీమణులు పాల్గొని తమ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించుకోవలసిన కోరారువివరాల కోసంసంప్రదించవలసిన ఫోన్ నంబర్లు8074007819 డైరెక్టర్ ఎస్ కె, 7981428780 ఎడిటర్ రవి,9160608077 రాఘవేంద్రరెడ్డి. యాగంటి,9440456715 రామ్ లక్ష్మణ్ రెడ్డి

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, పులివెందుల

నేడు పులివెందుల మండలం లోని పలు గ్రామాల లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుం దని పులివెందుల రూరల్ విద్యుత్ ఏఈ కె.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం 33 కేవి నల్లపురెడ్డిపల్లి ఫిడర్ లైన్ పనులు జరుగుతున్న కారణంగా ఉదయం 9.00 గంటల నుండి మధ్యా హ్నం 12గంటల వరకు 33 కేవి నల్లపురెడ్డి పల్లి , ఇ.కొత్తపల్లి సబ్ స్టేషన్ ల పరిధి లోని గ్రామాలకు, వ్యవసాయ విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని,కావున దయచేసి ప్రజలు, రైతులందరూ సహకరించాలని అయన కోరారు.



## యోగా తో మానసిక ప్రశాంతత

ప్రజాభూమి పులివెందుల టౌన్

నిత్యం యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని యోగా గురువు వెంకట రామిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా మున్సిపల్ కమిషనర్ డి రాముడు ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం లో యోగా గురువు వెంకట రామిరెడ్డి గారితో కలిసి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి యోగా గురించి తెలియజేసి తన మున్సిపల్ సిబ్బంది తో కలిసి పలు యోగా ఆసనాలు వేశారు.అనంతరం వారు మాట్లాడుతూ యోగా ఒత్తిడి తగ్గించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతిరోజు యోగ చేయడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ అవార్డుకు ఉషాకిరణ్ విద్యార్థులు ఎంపిక

### - హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేస్తున్న ప్రతిభ అవార్డుకు ఉషాకిరణ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక అయినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పాఠశాల ఆవరణంలో ప్రతిభ అవార్డుకు ఎంపికైన పూనేటి. తేజేష్, పడమటింటి కేశవానందులను పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఎడాది పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ఇస్తున్నట్లు చెప్పారు. అలాంటి ప్రతిభ అవార్డులకు ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలకు చెందిన పూనేటి తేజేష్ , పడమటింటి కేశవానందు అనే ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 9న కడప నగరంలో జరగనున్న అవార్డుల ప్రధానోత్సవంలో విద్యార్థులకు ప్రముఖులు అవార్డును ప్రధానం చేయనున్నట్లు చెప్పారు. ప్రతిభ అవార్డులకు ఎంపికైన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని కరస్పాండెంట్ ఆకాంక్షించారు.తమ పాఠశాల విద్యార్థులు సాధించిన విజయం పట్ల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీచైతన్య విధ్యార్థులకు ప్రతిభా అవార్డు

### - సిఎం చేతుల మీదుగా నగదు బహుమతి- హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ప్రతిభా అవార్డు వరించింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదోతరగతి పరీక్షల ఫలితాల్లో జీ.సాయినాథ్ 597, గురుభావన 595 మార్కులతో అధ్భుతమైన ప్రతిభ కనబరిచారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా అవార్డుకు ఈ విధ్యార్థులు ఎంపికయ్యారు. సిఎం చంద్రబాబు చేతుల మీదుగా నగదు బహుమతి, ప్రశంస పత్రంతో పాటు ట్యాబ్ లు అందుకోనున్నారు. ప్రతి ఏడాది తమ పాఠశాల నుంచి విద్యార్థులు ప్రతిభా అవార్డుకు ఎంపికవుతున్నట్లు కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. చదువులతో పాటు క్రీడల్లో కూడా రానించడం తమ పాఠశాల ప్రత్యేకత అని అభిప్రాయపడ్డారు. కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి మరియు డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డిలు విద్యార్థుల ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా- సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న స్థానిక గండిరోడ్డు, పుల్లయ్య తోట తదితర ప్రాంతాలకు సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు చొరవతో వాటర్ ట్యాంకులు ద్వారా మంచి నీటిని సరఫరా చేశారు. పాపాగ్ని నది నుండి ఆయా ప్రాంతాలకు పైపులైన్ ద్వారా మంచినీటి సరఫరా అవుతున్న క్రమంలో పైపులైను పగిలిపోవడంతో ఆయా ప్రాంతాలకు మంచినీటి సరఫరా ఆగిపోయింది. ఈ విషయాన్ని స్థానికులు పుల్లయ తోట నాగేష్, ఆయా ప్రాంతాల ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి శుక్రవారం వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయించారు. మంచినీటి సమస్యను పరిష్కరించినందుకు సర్పంచ్ ఆర్.శ్రీనివాసులకు ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధిలైట్లు, మంచినీటి తదితర సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎక్కడా కూడా మంచినీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.

## మైదుకూరు మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం చేస్తున్న శీలం వనజ

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం





కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలానికి చెందిన శీలం వనజ మైదుకూరు మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్ యార్డు చైర్మన్గా ఏపీ రవీంద్ర అనంతరం డైరెక్టర్లు గా బ్రహ్మంగారి మఠం మాడలానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్ సతీమణి శీలం వనజ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసారు. 12మంది డైరెక్టర్లతో పాటు చైర్మన్ ఏపీ రవీంద్ర ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా శీలం వనజ భర్త మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ కార్యకర్తల మైన మా గౌడ్ కమ్యూనిటీకి మమ్ములను గుర్తించి నాకు ఉపాధ్యక్షుల పదవి, నా సతీమణి వనజకు డైరెక్టర్ పదవి ఇచ్చారని, పార్టీకి మరియు సుధాకర్ యాదవ్ గారికి మా తరపున మా కమ్యూనిటీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియ చేస్తున్నాను అని ఈ సభాముఖంగా తెలియ చేస్తున్నాను అని మరియు నా ఆహ్వానం మేరకు ప్రమాణ స్వీకారానికి వచ్చిన కూటమి టీడీపి, బిజెపి, మరియు జనసేన నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నాను అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపున్నాను అన్నారు.

## ఒంటిమిట్ట మండల అభివృద్ధి కృషి-ఎంపీపీ నల్లగొండు లక్ష్మీదేవి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఒంటిమిట్ట మండలాధ్యక్షురాలు నల్ల గొండు లక్ష్మీదేవి వెల్లడించారు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఒంటిమిట్ట మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్ష వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ నల్లగొండు లక్ష్మీదేవి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో గ్రామస్థాయిలో ఎటువంటి సమస్యలు ఉన్న ఎంపీటీసీలు సర్పంచులు తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామన్నారు ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ చర్చకు రాగా అమ్మవారి పల్లెలో భోగేపల్లిలో తాగునీటి సమస్య ఉందని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు

వైద్య ఆరోగ్యశాఖ చర్చకు రాగా డాక్టర్ అరుణ జ్యోతి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో కరోనా కేసులు రాలేదన్నారు దేశంలో కరోనా వ్యాప్తి చెందుతున్న సందర్భంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఉపాధి హామీ ఎపిఒ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు గోకులాలకు ప్రభుత్వం విధులు మంజూరు చేయాల్సిందన్నారు వ్యవసాయ శాఖ చర్చకు రాగా ఏవో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డిప్పు పైపులకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు రైతులు ఈ అవకాశం చేసుకోవాలన్నారు యూరియా కొరత ఉందన్నారు విద్యాశాఖ చర్చకు రాగా ఎంఈఓ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో గత ఏడాది కంటే ఏడాది ఉత్తీర్ణత శాతం తగ్గిందన్నారు ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎంఈఓ తో ఆయన వ్యాగ్వాదం చేశారు ఇరిగేషన్ శాఖ జె ఈ సాయి కిషోర్ మాట్లాడుతూ ఒంటిమిట్ట చెరువు శ్రీరామఎత్తిపోతల పథకానికి తరచూ పైపులు పగిలిపోవడం వల్ల చెరువుకు నీళ్లు అందించడం కష్టమవుతుందన్నారు ఒంటిమిట్ట చెరువు అభివృద్ధి కోసం టి టి డి లో విలీనం చేస్తున్నట్లు చెప్పారుఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి మాట్లాడుతూ ఒంటిమిట్ట చెరువు తూముల మరమ్మత్తులు పూడికలు చెప్పడానికి నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య మాట్లాడుతూ ఒంటిమిట్ట చెరువులో చెరువు మట్టి తోలుకునే కొందరు అధికారులను బెదిరిస్తున్నారని చెప్పారు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఉద్యానవన శాఖ ఆర్టీసీ అధికారులు మండల సమావేశానికి దుమ్మా కొట్టారు ప్రభుత్వ శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య ఎంపీడీవో గౌస్ బాషా తాసిల్దార్ రమణమ్మ ఎంపిటీసీలు సర్పంచులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాహన దారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి - ఎస్ఐ తిరుపాల్ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె




వాహన దారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. శుక్రవారం తన సిబ్బందితో కలిసి స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో వాహనాల తనిఖీ నిర్వహించారు. తగిన రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. అనంతరం ఎస్ఐ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ వాహన దారులు లైసెన్స్ తో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. నిత్యం రద్దీగా ఉండే నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలగించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జమాల్, కిషోర్, నజీర్, రాము నాయక్ పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



నేడు బక్రీద్ పండగ సందర్భంగా ముస్లిం సోదరి, సోదరీమణులకు పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత డాదాసరి రవిశంకర్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బక్రీద్ ను శాంతియుత వాతావరణం లో పండగను జరుపుకోవాలని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా సంతోషంగా జరుపుకోవాలని ఆయన తెలియజేశారు. కుల మతాలకు అతీతంగా పండగలు జరుపుకుంటూ ప్రజలు సోదర భావంతో మెలిగి స్ఫూర్తిగా నిలవాలన్నారు.



## ముస్లింలు బక్రీద్ పండుగ ను భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలి

### - జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

బక్రీద్ పండుగను ముస్లింలు భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, పంచుకునే ధర్మం, సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఇది మతపరమైనదే కాకుండా మానవీయ విలువలను కూడా కలిగి వుండే పండుగ అని తెలిపారు. ఈ పండుగను ముస్లింలు ఎంతో భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. నేడు బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు సింగారెడ్డి జయరామి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మతోన్మాదం పై నిప్పులు చెరిగిన చంద్ర రాజేశ్వరరావు

### మార్క్సిస్ట్ సిద్ధాంత వ్యాప్తికి కృషి చేసిన ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ చంద్రరాజేశ్వరరావు

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

### మతసామరస్యం కోసం సెక్యులర్ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో ఆయన కృషి అమోఘం

### అరసం జిల్లా అధ్యక్షులు పి సుబ్బరాజు

### కాకినాడలో ఘనంగా 112 వ సి ఆర్ జయంతి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

మార్చిస్ట్ సిద్ధాంతాన్ని దేశవ్యాప్తంగా ప్రజలకు అర్థమయ్యే భాషలో వివరించడంలో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు పాత్ర ఎవరు మరువలేరని అదేవిధంగా మత సామరస్యాన్ని కాపాడడంలో సెక్యులరిజం సోషలిజం లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో సి ఆర్ కృషి అమోఘమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు.శుక్రవారం ఉదయం స్థానిక పొనమండ రామచంద్రరావు పిఆర్ భవన్లో సీపీఐ కాకినాడ జిల్లా సమితి ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకుల్లో ఒకరైన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 112 వ జయంతి ను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ముందుగా ఇటీవల మరణించిన అభ్యుదయవాది పి చిరంజీవిని కుమారి కు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ముందుగా తాటిపాక మధు మాట్లాడుతూ 1914 జూన్ ఆరో తేదీన కృష్ణాజిల్లా మంగళాపురం గ్రామంలో చంద్ర రాజేశ్వరరావు జన్మించారని భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుల్లో ఒకరిని మధు కొనియాడారు చల్లపల్లి జమిందార్ అకృత్యాలకు వ్యతిరేకంగా కౌలు చేస్తున్న పేద ప్రజలకు భూమి హక్కులు కల్పించడం కోసం సమరశీల భూ పోరాటాలు నిర్వహించారని మధు అన్నారు పెద్ద రైతు కుటుంబంలో పుట్టి తన జీవితమంతా పేద బడుగు బలహీన వర్గాల కోసం పరితపించాలని మధు అన్నారు

అరసం జిల్లా అధ్యక్షులు పి సుబ్బరాజు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీల ఐక్యత కోసం తాను సి ఆర్ చివరి వరకు ఎంతగానో కృషి చేశారని మధు తెలిపారు తాను నిరాడంబరంగా జీవిస్తూ సుదీర్ఘ కాలం పాటు భారత కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం నుంచి ఆదర్శ కమ్యూనిస్టుగా నిలిచారని ఆయన రాసిన వీలునామా అందరికీ ఆదర్శం అన్నారు సీనియర్ కార్మిక నాయకులు బ్యాంకు ఉద్యోగులు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె ఆదినారాయణ మూర్తి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణకు భూ పోరాటాలు ఉద్యమాలను దేశవ్యాప్తంగా ముందుండి నడిపించారన్నారు మహిళా యువజన ఉద్యమాలపై ప్రత్యేక శ్రద్ధ చూసే వాళ్ళని అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర వహించారని అన్నారు

సీపీఐ సీనియర్ నాయకులు చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ 25 సంవత్సరాల పాటు భారతదేశ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పార్టీని ,ఉద్యమాలను నడిపారన్నారు మతకల్లహాలు జరిగినప్పుడు బాధితులకు పార్టీ కార్యకర్తలు సాయపడేటట్లుగా జన సేవాదళ్ ఏర్పాటు చేయడంలో సీ ఆర్ పాత్ర ఎవరు మరువలేరని ఆయన తెలిపారు ఆయన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ , పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ, టీ అన్నవరం, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భవాని , మునిసిపల్ యూనియన్ నాయకులు గంగాధరం, అగ్రిగోల్డ్ యూనియన్ నాయకులు రాంబాబు, చంద్రశేఖర్ శ్రీనువాస్, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు రమేష్, ఏ ఐ వై ఎఫ్ నాయకురాలు రామేశ్వరి తదితరులు ప్రసంగించారు

ప్రజాభూమి


## బక్రీదు పండగ పురస్కరించుకుని జంతు వద చేస్తే కఠిన చర్యలు

### మార్కాపురం తహసీల్దార్ చిరంజీవి హెచ్చరిక



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మండల ప్రజలందరికీ బక్రీద్‌లి పండుగ శుభాకాంక్షలు. మండల పరిధిలో ఎవరైనా బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, దూడలు, ఒంటెలను వధిస్తే జంతు సంరక్షణ చట్టం, 1960 ప్రకారం కఠినమైన చర్యలు తీసుకునెదము. జంతు సంరక్షణ, గోవధ నిషేధ చట్టాల ప్రకారం రాష్ట్రంలో ఈ జంతువుల వధపై నిషేధం ఉందని తహసీల్దార్ కె.చిరంజీవి ఓప్రకటనలో ఆయన తెలిపారు. ఈ చట్టాలను గౌరవించి, వీటిని వధించరాదని కోరారు. క్షేత్రస్థాయిలో రెవిన్యూ సిబ్బందికి ఈ పాటికే ఆదేశాలు చేసాము. కావున అందరూ బక్రీద్ పండుగను ఎలాంటి జంతు వధ లేకుండా మంచి వాతావరణంలో జరుపుకోవాలని మార్కాపురం తహసీల్దార్ కె.చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని మొక్కలు నాటిన బిజెపి నాయకులు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలో కిసాన్ మోర్చా, జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ ఆధ్వర్యంలో, ఆయన ఇంటి ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది మనందరికీ తెలిసిన విషయమే జూన్ 5వ తేదీ అంతర్జాతీయ పర్యావరణ, దినోత్సవం గా జరుపుకుంటాము, దానిలో భాగంగా మన ప్రధాన మంత్రి నరేంద్ర, మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి వ్యక్తి మాతృదేవత పేరు మీద మొక్కలు నా,టడం జరిగింది కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని అదేవిధంగా జిల్లా సెక్రెటరీ మొర్రిబోయిన చిన్నయ్య టౌను జనరల్ సెక్రెటరీ రామకృష్ణ బొంతల దినేశ్ అదే విధంగా సీనియర్ నాయకులు రామ్నాథ్ పలువురు బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది

## మలేరియా మాస్ ఉత్సవాల్లో భాగంగా అవగాహన



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని రాజ్యలక్ష్మి కాలనీ నందు మలేరియా వ్యాధి గురించిన అవగాహన సమావేశము మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఆర్. నాగేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది ఈ సమావేశంలో మలేరియా అంత మన సొంతం అని నినాదం తో కాలనీ ప్రజలకు మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు నివారణ చర్యలు ముఖ్యంగా దోమలు కుట్టకుండా ఉండటానికి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మురికినీటి గుంటలను పూడ్చుకోవటం చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచటం మరియు దోమలు కుట్టకుండా రాత్రుల పూట దోమతెరలు వాడటం వేపాకు పొగను వేసుకోవడం ద్వారా దోమలను నివారించవచ్చునని తెలియజేయడమైనది మరియు ప్రతివారం నిర్వహించే ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు ఎం కాశయ్య, ఎం సత్యనారాయణ రాజు ఏఎన్ఎం సుధారాణి ఆశా కార్య కర్తలు ఎం.పద్మావతి, జె పద్మావతి , అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే జంకె



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర, సోదరిమణులకు నెల్లూరు జిల్లా పార్లమెంటు నియోజక వర్గ పరిశీలకులు మరియు ఏపీఐఐసీ మాజీ చైర్మన్ మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కొరకు ప్రతి మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశాన్ని బక్రీద్ మనకు అందిస్తుందని తెలిపారు. ఆ అల్లాహ్ ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు ఏపీఐఐసీ మాజీ చైర్మన్ మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి ఆకాంక్షించారు

## పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### చిన్న వైద్యులు కేశవులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు కేశవులు, రామచంద్ర రావు, సుప్రవీణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఐఎంఏ హాలులో ఐఎంఏ, ఐసిడిఎస్ శాఖ సంయుక్తంగా ఆహార దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుతున్న సమాజంలో మన ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు వస్తున్నాయన్నారు. సాంప్రదాయ పద్ధతిలో ఇంటిలో వండి తినే ఆహారానికి దూరమవుతూ, బజారులో అమ్మబడే రంగు రంగుల, అసహజ రుచికరమైన ఆహారానికి జంక్ ఫుడ్స్ కు దగ్గరవుతూ జీవిస్తున్నామన్నారు. ఈ జంక్ ఫుడ్స్ ఎక్కువగా చిన్నారులు వాడుతున్నారని, ఇందులో పోషక విలువలు లేని అధిక ఉప్పు, అధిక తీపి, అధిక క్రొవ్వు పదార్థాలతో పాటు రసాయనాలు ఎక్కువగా ఉంటాయన్నారు. రంగు రంగుల పాకెట్లకు ఆకర్షితులై వాటికి అలవాటు పడి అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ ఆహారాల వల్ల ఎప్పుడో వయసు మీరిన తరువాత వచ్చే షుగర్ జబ్బు, అధిక బ్లడ్ ప్రెషర్ జబ్బు, గుండె జబ్బు తదితర జబ్బులు చిన్న వయస్సులోనే వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల స్టాల్స్ ను పరిశీలించారు. అదే విధంగా చిన్న పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సీడీపీఓ శాంతి,వైద్యులు వెంకటేశ్వర్లు, నరసింహారావు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 10 వరకు ఏపి సేవలు నిలుపుదల: ఎంపీడీవో శేఖర్..!

ప్రజాభూమి,చంద్రగిరి:

ప్రభుత్వ సూచనలు మేరకుగ్రామ/వార్డు సచివాలయ శాఖ నిర్వహిస్తున్నఏపీ సేవ పోర్టల్ నుమైక్రో స్పాట్ నుండిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డేటాసెంటర్ కి తరలింపు(మైగ్రేషన్)చేపడుతుంది.ఈ పనులు నిర్వహణ నిమిత్తం 7వ తేదీ నుండి 10వతేదీ వరకుఏపీ సేవపోర్టల్ ద్వారా అందించుసేవలను నిలుపుదల చేయడమైనదిఅని ఎంపీడీవో శేఖర్ తెలిపారు.ఈ కారణంగా1.ఆదాయ ధ్రువీకరణ పత్రము,2.సమగ్ర ధ్రువీకరణ పత్రము,3.భూమి మ్యూటిషన్లు,4. రేషన్/రైస్ కార్డులు,5. ఇల్లు స్థల పట్టాలు,6.వృద్ధాప్య ధ్రువీకరణ పత్రాలు,7.వివాహ ధ్రువీకరణ పత్రం,8.రెవెన్యూ వాటర్ టాక్స్,9.పట్టణపరిపాలన సంబంధిత సేవలు,10. మత్స్య శాఖ సేవలుపై సేవలు మినహామిగిలిన ఇతరప్రభుత్వ సేవలుమీసేవ కేంద్రంలో అందుబాటులో ఉంటాయని ఎంపీడీవో శేఖర్ తెలిపారు.ఈ అంతరాయానికి చింతిస్తుఈ విషయములోప్రజలందరూ ప్రభుత్వానికిసహకరించవలసిందిగా కోరారు.

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో పాల్గొన్న తుడా చైర్మన్,టీటీడీ ఎక్స్ అఫీషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి..!



ప్రజాభూమి,చంద్రగిరి:

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తుడా చైర్మన్, టిటిడి ఎక్స్ అఫీషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్ద చేరుకున్న తుడా చైర్మన్,టీటీడీ ఎక్స్ అఫీషియో డాలర్స్ దివాకర్ రెడ్డి కి ఆలయ డిప్యూటీ ఈవో పి హరింద్రనాథ్,ఆలయ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆయన ముందుగా ఆలయ ధ్వజస్తంభానికి మొక్కులు తీర్చుకున్న అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం వేద ఆశీర్వచన మండపంలో రుత్వికులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. తుడా పరిధిలో ఉన్న తిరుచానూరు ను సైతం రాబోయే కాలంలో మరింత అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడే విధంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. తనకు తుడా చైర్మన్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,మంత్రి నారా లోకేష్ కి కు ఎల్లవేళల రుణపడి ఉంటానని అన్నారు. అంతకముందు తిరుచానూరు టిడిపి ముఖ్య నాయకులు ఆలయం ముందు డాలర్స్ దివాకర్ రెడ్డినీ ఘనంగా సత్కరించారు.




## శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన-కుంభాభిషేక మహోత్సవం..!



ప్రజాభూమి,చంద్రగిరి:

చంద్రగిరి పంచాయితీ పరిదిలో కొత్తపేట దాగరవీధిలో నూతనముగా నిర్మించిన ఆలయము నందు సీతారాముల విగ్రహా ప్రతిష్ఠాపన- కుంభాభిషేక మహోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం అష్టోత్తర శత దేవతా పీఠము అర్చకులు బి.వి ద్వారకనాథ్ స్వామి బృందంచే సాయం కాలం పూజ, జలాధివాసము, క్షీరాధివాసము, స్నపనము, యంత్ర న్యాసము, గర్త న్యాసము, రత్న న్యాసము, గోపూజ, యంత్రప్రతిష్ఠ, నేత్రోన్మీలనము, నైవేద్యము, హారతి, మంత్ర పుష్పములు, తీర్థప్రసాదములు, ప్రతిష్ఠా దేవత మూర్తుల గ్రామోత్సవము, ధ్యానాది, శయ్యాధివాసములు నిర్వహించిరి. శుక్రవారం ఉదయం 5.00 గం" లకు ప్రభాత సేవ, ప్రాతః కాల పూజ, దీక్షాహోమము, అంగ ప్రత్యంగ హోమము, షణ్ణవతీ కళాన్యాసము, నాడీ సంధానము. ప్రాణప్రతిష్ఠ, జయాది పూర్ణహుతి హోమములు, కుంభోద్వాసనము, మహాకుంభాభిషేకము, ప్రథ మార్చన, నైవేద్యము, మహామంగళ నీరాజనము, మంత్ర పుష్పము, మహాశీర్వచనము, తీర్థప్రసాదములు,స్వామివారి అన్న ప్రసాద వితరణ గావించిరి.అనంతరం 11 గంటలకు సీతారాముల కళ్యాణ మహోత్సవము, తదుపరి పట్టాభిషేకం నిర్వహించారు. ఈ కుంభాభిషేక మహోత్సవములో పాల్గొన్న ప్రజలకు దాసరవీధి సీతారాముల ఆలయ కమిటీ వారు తీర్థప్రసాద వితరణ చేసారు. శనివారము సాయంత్రం 5 -00 గం" లకుఉత్సవమూర్తులను గ్రామోత్సవం వసంతోత్సవము జరుగుననిఆలయ ఉత్సవ కమిటీ వారు తెలిపారు.



## ఫుట్ పాత్ లపై ఉన్న షాపులను, బండ్లను తొలగించండి:కమిషనర్ ఎన్.మౌర్య..





ప్రజాభూమి, చంద్రగిరి:(తిరుపతి)

నగరంలోని ఫుట్ పాత్ లపై అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసిన షాపులను, బండ్లను తొలగించి పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని 36 వ వార్డులోని గిరిపురం, రాజన్న పార్కు రామచంద్ర పుష్కరిణీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో పాదచారులకు ఇబ్బందికరంగా ఫుట్ పాత్ లపై దుకాణాలు, బండ్లు పెట్టి వ్యాపారాలు చేయడంతో పాదచారులకు ఇబ్బందికరంగా మారిందనే పిర్యాదులు ఎక్కువయ్యాయని అన్నారు. ప్లానింగ్ అధికారులు నగరంలోని ఫుట్ పాత్ లపై ఉన్న షాపులను, బండ్లను తొలగించాలని అన్నారు. ఎవరైనా ఫుట్ పాత్ లు ఆక్రమించి షాపులు పెడితే అపరాధ రుసుములు విధించాలని అధికారులను ఆదేశించారు. రాజన్న పార్కులో పాడైన ఆట వస్తువులను మరమ్మత్తులు చేయాలని, పెయింటింగ్స్ వేయించి శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట తుడా ఈ.ఈ. రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు వెంకట ప్రసాద్, మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## సిమ్స్ కార్మికుల సమస్యలను తక్షణ పరిష్కరించాలి..!

### - రెండవ రోజు నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహిస్తున్న కార్మికులు..

ప్రజాభూమి, చంద్రగిరి:(తిరుపతి)



స్విమ్స్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని గత రెండు సంవత్సరాలుగా డైరెక్టర్ కు, అధికారులకు, టీటీడీ, శ్రీ లక్ష్మి శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన సమస్య పరిష్కారం కాకపోవడంతో సమ్మె బాటకు సిద్ధమైన కార్మికులు.సమ్మె నోటీసు ఇచ్చి నిన్నటి నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ విధులు నిర్వహిస్తున్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెలోకి వెళ్లక తప్పదని సిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వి. సూరి, జి. రవి తెలిపారు. ఒకచోటపనిచేసేట టువంటి కార్మికులకు ఒకరికి ఒక రకమైన, ఇంకొకరికి ఇంకో రకమైనవేతనాలు చెల్లించడం అన్యాయమని ఇది సమంజసమా అని ప్రశ్నించారు.వీరితో పాటు పనిచేస్తున్న మిగిలిన విభాగాల కార్మికులందరికీ, గత రెండు సంవత్సరాల లో రెండు దఫాలు వేతనాలు పెరిగాయి. వేతనాలు పెరగకుండా, యాజమాన్యం వివక్షత చూపుతున్నదని అన్నారు.శానిటేషన్ అనే లేని పేరును వీరికి తగిలించడం వల్ల ఆ పేరు వీరికి శాపంగా మారిందని, అధికారులు చేస్తున్న తప్పుకు కార్మికులు బలయ్యారని అన్నారు.అధికారులు చేసిన తప్పులను అధికారులు సరి చేసుకోవాలని, కార్మిక సమస్యలు తక్షణ పరిష్కరించాలని, లేనిపక్షంలో 14 రోజుల తర్వాత కార్మికులందరూ సమ్మెలోకి వెళతారని తెలిపారు.కు ఇబ్బందికరంగా మారిందనే పిర్యాదులు ఎక్కువయ్యాయని అన్నారు. ప్లానింగ్ అధికారులు నగరంలోని ఫుట్ పాత్ లపై ఉన్న షాపులను, బండ్లను తొలగించాలని అన్నారు. ఎవరైనా ఫుట్ పాత్ లు ఆక్రమించి షాపులు పెడితే అపరాధ రుసుములు విధించాలని అధికారులను ఆదేశించారు. రాజన్న పార్కులో పాడైన ఆట వస్తువులను మరమ్మత్తులు చేయాలని, పెయింటింగ్స్ వేయించి శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట తుడా ఈ.ఈ. రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు వెంకట ప్రసాద్, మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా పర్యావరణ దినోత్సవం సరే

### మొక్కలకు తూట్లు పొడుస్తున్న ఈవీఎం ఎమ్మెల్యేతీరు ఏమిటి

### ఈవీఎం ఎమ్మెల్యే వైఖరిని ఎండగట్టిన మాజీ ఎంపీ భరత్ రామ్



ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం

గురువారం రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తదితరులంతా మొక్కలు నాటి హడావిడి చేస్తే, మన ఈవీఎం ఎమ్మెల్యే మాత్రం మొక్కలను కుళ్ళబొడుస్తున్నారని మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, మహానాడు, ఏడాది పాలన ఉత్సవం పేరుచెప్పి ఎక్కడ బడితే అక్కడ పార్టీ జెండాలు కట్టేశారని, ఇందుకోసం మొక్కలను క్షోభ పెట్టారని విమర్శించారు. శ్రీ శ్రీ శ్రీ చిన జీయర్ స్వామి ని తీసుకొచ్చి పచ్చదనం కోసం యువత – హరిత పేరుతో యువతలో స్ఫూర్తిని నింపేవిధంగా వైసిపి హయాంలో వేలాది మొక్కలు నాటామని, ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటడంతో పాటు దత్తత తీసుకుని పెంచాలనే విధంగా కార్యాచరణ రూపొందించి అందరినీ భాగస్వామ్యులను చేశామని ఆయన గుర్తుచేశారు.రోడ్డుపక్కన, అలాగే డివైడర్లలో మొక్కలు నాటించామని, ఉవ్వెత్తున విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారని ఆయన గుర్తుచేసారు. మున్సిపల్ కార్పొరేషన్ నుంచి లక్షల రూపాయలు వెచ్చించి ఈ మొక్కలు నాటామని భరత్ పేర్కొన్నారు. ఇదేదో మొక్కుబడిగా ఉచితంగా వచ్చిన మొక్కలు నాటలేదనిపైగా తన గొప్పకోసం నాటిన మొక్కలు కాదని ఆయన స్పష్టం చేసారు. పచ్చదనం కోసం ప్రజాధనం వెచ్చించి నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత ఈవీఎం ఎమ్మెల్యేకు లేదా అని భరత్ రామ్ సూటిగా ప్రశ్నించారు. . తమ హయాంలో ప్రజాధనం వెచ్చించి, నాటిన మొక్కలను సంరక్షించాల్సింది పోయి, వాటికి ఇనుము తీగలుకట్టి, వాటికి జెండాలు కట్టేశారని, తద్వారా మొక్కలకు తూట్లు పొడిచేశారని భరత్ ఘాటుగా విమర్శించారు. ఒకపక్క ఎండలు విపరీతంగా పెరిగిపోయి, ఉష్ణోగ్రతలను తట్టుకోలేక ప్రజలు సతమతమవుతుంటే, మొక్కలను విస్తృతంగా పెంచడానికి చూడాల్సిందిపోయి, తాము వేసిన మొక్కలను నిర్వహణ విషయం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పుడు వాటిని బతకనీయకుండా చేయడం దారుణమని ఆయన విమర్శించారు. పార్టీ జెండాలు కట్టుకోడానికి నోరులేని మొక్కలే కావాల్సి వచ్చాయా అని ఆయన నిలదీశారు. మొక్కలు పెంచాలని, హరితాంధ్ర ప్రదేశ్ చేయాలని ఒక పక్క సీఎం చంద్రబాబు ఉపన్యాసాలు దంచేస్తుంటే, ఇక్కడ ఈవీఎం ఎమ్మెల్యే మాత్రం నాకేంటి పోయింది అన్నట్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని భరత్ రామ్ విమర్శించారు. పర్యావరణ హితం కోసం తాము మొక్కలు నాటితే, ఇనుము తీగలతో వాటిని గుచ్చేసి, జెండాలు కట్టించడం చూస్తుంటే, కూకటి వేళ్ళతో మొక్కలను పెకలించేలా ఈవీఎం ఎమ్మెల్యే వ్యవహార శైలి ఉందని ఆయన వాపోయారు. ఇప్పటికైనా కబుర్లు కట్టిపెట్టి, మొక్కలు క్షోభకు గురికాకుండా చూడాలని, సక్రమ నిర్వహణ చేసేలా చర్యలు తీసుకోవాలని, గోదావరి రేవులను శుభ్రం చేయించి పర్యావరణ స్ఫూర్తి నింపాలని భరత్ సూచించారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677